

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 27 ఆగస్టు 2024 11 పేజీలు


## అంతటా బిట్ కాయిన్..

# జగిత్యాలలో "చీట్" కాయిన్..!



- జిల్లాలో వందల కోట్లలో పెట్టుబడులు
- మొదట్లో లక్షల్లో సంపాదన
- తర్వాత ముఖం చాటేసిన కంపెనీలు
- అయోమయంలో ఇన్వెస్టర్లు

సూర్య జగిత్యాల

జగిత్యాల జిల్లాలో బిట్ కాయిన్ వ్యాపారం "చీట్" కాయిన్ వ్యాపారంలా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆన్లైన్లో పలు కంపెనీలు ఇన్వెస్టర్ల నుండి కోట్లలో పెట్టుబడులు స్వీకరించి ఆనతి కాలంలోనే లక్షల్లో లాభాలు చూపించడంతో సామాన్యుల నుండి ధనవంతుల వరకు చాలామంది పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చారు. మరోవైపు పెట్టుబడులు ఎక్కువగా పెట్టి ఇన్వెస్టర్ల సంఖ్యను పెంచిన వారికి ప్రోత్సాహకంగా విదేశీ టూర్లను కూడా కంపెనీలు సమకూరుస్తుండడంతో ఇన్వెస్టర్ల సంఖ్య జిల్లాలో క్రమంగా పెరిగింది. ఇదంతా ఒక సంవత్సరం క్రితం జరగగా ప్రస్తుతం పలు కంపెనీలు వందల కోట్లలో పెట్టుబడులు సేకరించి ముఖం చాటేస్తున్నట్టు చర్చ కొనసాగుతుంది. దీంతో అప్పులు చేసి మరీ పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు అయోమయ పరిస్థితుల్లో ఆందోళన చెందుతున్నారు.




2లో..

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకులను పురస్కరించుకొని చిన్నారులు గోపిక, రాధ కృష్ణ వేషాధారణలతో అందరిని అలరించారు. కృష్ణుడి పాటలకు చిన్నారులు నృత్యానికి ప్రదర్శనలు ఇచ్చారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు పాల్గోని చాలా ఆనందించారు.









## సూర్య కథనానికి స్పందన..

### - మిషన్ భగీరథ నీటి లీకేజీకి మరమ్మతులు..

సూర్య ఎఫెక్ట్

సూర్య గంభీరావుపేట

2లో..














# అంతటా బిట్ కాయిన్... జగిత్యాలలో "చీట్" కాయిన్....!

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో సంవత్సర కాలంగా బిట్ కాయిన్ వ్యాపారం జోరుగా కొనసాగినట్లు సమాచారం.రూ.5 లక్షల పెట్టుబడి పెడితే నెలకు లక్ష రూపాయల ఆదాయం వస్తుందని ప్రచారం చేసి కోట్లలో పెట్టుబడులను సేకరించిన కంపెనీలు వరుసగా చేతులెత్తేస్తున్నాయి. కొద్దిరోజుల తర్వాత కొన్ని కొన్ని డబ్బులు కంపెనీలు చెల్లిస్తున్నట్టు వాదన వినిపిస్తుంది. ఇన్వెస్టర్లు మాత్రం ఇంకా ఆశ చావక ఏరోజుకారోజు మా పెట్టుబడులు మాకు తిరిగి ఇచ్చినా చాలు అని ఎవరికి వారు సముదాయించుకుంటున్నారు. అయితే ఇందులో మొదట పెట్టుబడులు పెట్టి తమ కోడ్ ద్వారా ఇతరులను పెట్టుబడులు పెట్టించిన వారు కోట్లకు పడగలెత్తగా వారిని చూసి ఇన్వెస్ట్ చేసిన సామాన్యులు మాత్రం లాభాలు దేవుడెరుగు అప్పుచేసి పెట్టిన డబ్బులను ఏ విధంగా చెల్లించాలని ఆందోళనకు గురవుతున్నారు. మరోవైపు చాలామంది ఇన్వెస్టర్లు గుట్టుగా పెట్టుబడులు పెట్టి ఇప్పుడు కంపెనీలు బోర్డు తిప్పేయడంతో వారి పరిస్థితి తేలు కుట్టిన దొంగల చందంగా మారింది.

**నాటి ల్యాబ్ టెక్నీషియన్ నేడు కోటీశ్వరుడు**

జగిత్యాల పట్టణంలోని ఓ ప్రముఖ ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేసి గత సంవత్సరం పని మానేసినా ఓ వ్యక్తి బిట్ కాయిన్ వ్యాపారంలో పెట్టుబడి పెట్టి కోట్లకు పడగలెత్తినట్టు స్థానికంగా ప్రచారం జరుగుతుంది. తాను గతంలో చేసిన పనిని వాడుకలో ఇంటిపేరుగా పెట్టుకున్నా ఆ వ్యక్తి ఆరు నెలల క్రితం చాలీచాలని సంపాదనతో గడిపే వాడని, ఆన్లైన్లో బిట్ కాయిన్ల కొనుగోలు వ్యాపారంలో అప్పుచేసి పెట్టుబడులు పెట్టి ఆరు నెలల కాలంలోనే ఖరీదైన కారు, పలుచోట్ల స్థిరాస్తులు కొనుగోలు చేసి ఆర్థికంగా స్థిరపడ్డట్టు వినికిడి. ఇతనికి రోజు లక్షల్లో ఇన్ కం వస్తుందని ఇన్వెస్టర్లకు చూపించి వారి వద్ద నుండి కోట్ల పెట్టుబడులు పెట్టించి అందులో తన "వాటా" తో కోట్లు గడించాడని చర్చ కొనసాగుతోంది. ఇతని వద్దకు ఆయా ఆన్లైన్ కంపెనీల వివరాలు తెలుసుకోవడానికి వెళ్లే వారికి తనదైన శైలిలో నేర్పరి తనంతో కంపెనీల్లో పెట్టుబడులు, రాబడి గురించి అంతా వివరంగా చెప్పి చివరికి ఆన్లైన్ కంపెనీలు రాత్రికి రాత్రి సైట్ క్లోజ్ చేసినా అందుకు సిద్ధపడిన వారే పెట్టుబడులు పెట్టండని తర్వాత నాకు ఎలాంటి సంబంధం లేదని ఉచిత సలహాలు ఇచ్చే వాడని సమాచారం. కాగా అధిక పెట్టుబడులు పెట్టి విదేశాలకు టూర్ కు సెలెక్ట్ అయిన వారు ఈ నెల మొదటి వారంలో వెళ్లాల్సి ఉండగా కంపెనీ వద్ద ఉన్న ఇతని లాభాలు విడుదల చేయకపోవడంతో విదేశాలకు కంపెనీ ఖర్చు చేసే మొత్తాన్ని తన అవసరాలకు వాడుకుని ఇన్వెస్టర్లను వంచించాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే జగిత్యాలలో బిట్ కాయిన్ పేరిట పెట్టుబడులు పెట్టిస్తున్న వారిలో కొందరు చీటింగ్ కు పాల్పడడం వల్ల తాము నష్టపోయామని పలువురు బాధితులు లబోదిబోమంటున్నారు. కుటుంబ సభ్యులకు కూడా తెలియకుండా లక్షల్లో అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి నట్టేట మునిగిన సామాన్యులు ఎవరికి చెప్పుకోలేక లోలోపల మదన పడుతున్నారు. జగిత్యాలలో బిట్ కాయిన్ వ్యాపారంపై పోలీసు బాస్ దృష్టిసారించి మోసపూరిత వ్యాపారం అని తేలితే అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# చికిత్స చేయకుండానే సీఎంఆర్ఎఫ్ సొమ్ము స్వాహా

**సూర్య, జమ్మికుంట**




శాస్త్ర చికిత్సలు చేయకుండానే.... వైద్య సేవలు అందించకుండానే జమ్మికుంట లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సొమ్మును స్వాహా చేశారన్న సమాచారం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో పట్టణంలో సంచలనం సృష్టించింది. జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి ఆసుపత్రిలో ఎలాంటి చికిత్సలు చేయకుండా నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి వేలాది రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి సొమ్ము కాజేసారనే ఫిర్యాదు మేరకు సిఐడి అధికారులు దర్యాప్తు ప్రారంభించి గతంలో ఆసుపత్రికి వచ్చి తనిఖీ నిర్వహించారు. ఈ విషయం ఇప్పటివరకు బయటకి రాకపోగా సోమవారం ప్రధాన దిన పత్రికలో హైదరాబాద్ నుండి వార్త రావడంతో బహిర్గతమైంది. ఈ విషయంపై ఆసుపత్రి వైద్యులను ప్రశ్నించగా కొన్ని మాసాల క్రితం సిఐడి అధికారులు ఆరోగ్యశ్రీకి పంపించిన తమ ఆసుపత్రికి చెందిన మూడు కేసుషీట్ ఫైల్స్ తీసుకొని తమ వద్దకు వచ్చారని తెలిపారు. అందులో ఒకటి మాత్రమే నిజమైనదని.... మిగతా రెండు ఫోర్జరీ అని స్పష్టం చేశారు. ఒక ఫైల్ మీద మాత్రమే తాను సంతకాలు చేశానని, మిగతా రెండు ఫైల్స్ పైన తాను సంతకం చేయకుండా గతంలో ఆసుపత్రి లో పనిచేసిన సంతోష్ అనే వ్యక్తి నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి బిల్లులు కాజేసారని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని పోలీసులకు వివరించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి మోసాలు చోటు చేసుకోగా కరీంనగర్ జిల్లాలో ఇలాంటి దందాకు పాల్పడిన వాటిలో రెండు ఆసుపత్రులు ఉండగా వాటిలో ఒకటి పెద్దపల్లికి సంబంధించినది, కాగా మరొకటి జమ్మికుంట లోని ఆసుపత్రి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ కుంభకోణంలో జమ్మికుంట పట్టణానికి చెందిన ఆసుపత్రి ఉండడం చర్చనీయాంశంగా మారింది. వైద్యానికి సంబంధించిన అనేక అవినీతి, ఆరోపణలు, అనైతిక వైద్య సేవల మూలాలు జమ్మికుంట లోనే బయటపడుతుండడంతో ఇక్కడ ఉన్న ఆసుపత్రులపై, వైద్యులపై ప్రజల్లో గౌరవభావం విశ్వాసం తగ్గుతున్నది.

# అట్రాసిటీ కేసుల్లో పోలీసులు సత్వరమే స్పందించాలి

**సూర్య,రాయికల్**



అట్రాసిటీ కేసుల్లో పోలీసులు జాప్యం చేయకుండా సత్వరమే స్పందించి,బాధితులకు న్యాయం చేయాలని ఏస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్, విజిలెన్స్ కమిటీ మెంబర్ కురుసెంగ వేణు అన్నారు.ఈనెల 22వ తేదీన రామాజీపేట గ్రామంలోనీ ఒడ్డెర కాలనీలో జరిగిన ఓ వివాహ కార్యక్రమంలో భూపతిపూర్ గ్రామానికి చెందిన పబ్బ శ్రీనివాస్ ను,ఒడ్డెర కాలనీకి చెందిన మాజీ వార్డు సభ్యులు గంగాధర్ అనే వ్యక్తి, దళితుడనే కులం పేరుతో దూషించాడని,అట్టి వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని,తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ బాధిత వ్యక్తి శ్రీనివాస్ జిల్లా అట్రాసిటీ కమిటీ సభ్యులు వేణుకి వినతిపత్రం అందజేశారు.బైండ్ల ద్యావతి వృత్తి చేసుకుంటూ జీవించే తనను అకారణంగా కులం పేరుతో దూషించాడని,అలాగే తనను,చట్టాన్ని కించపరిచే విధంగా హేళన చేసుకుంటూ మాట్లాడినాడని,అట్టి వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బాధితుడు కమిటీ సభ్యునీకి విన్నవించారు.ఈ సందర్భంగా జిల్లా అట్రాసిటీ కమిటీ సభ్యులు కురుసంగ వేణు మాట్లాడుతూ గ్రామపంచాయతీ వ్యవస్థ పై అవగాహన కలిగిన ఒక వార్డు సభ్యుడు ఈ విధంగా దూషిస్తే దళిత జాతి పరిస్థితి ఏమిటని,అంతేకాకుండా చావు నాడు,పెళ్లి నాడు గ్రామ దేవత కొలువు నాడు ఇలా చెప్తే ప్రతి కార్యక్రమానికి దళితుల సహాయ సహకారాలు ఎల్లవేళలా ఈ సమాజంలో ఉంటాయని వారిని కులం పేరుతో దూషించి జాతి మనోభావాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన వ్యక్తి పై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేయలని ఆయన డిమాండ్ చేశారు.కులం పేరుతో దూషించడమే కాకుండా చట్టాలను కించపరిచే విధంగా మాట్లాడిన సదరు వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చెలిమెల మల్లేశం,కంటే రాజశేఖర్,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చిట్యాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన

**సూర్య గంభీరావుపేట**

" కలుషితమవుతున్న భగీరథ నీరు. పైపులు పగిలి వృధాగా పోతున్న మంచినీరు కలుషిత నీటి సరఫరా, నర్మాలలో చర్మవ్యాధులతో ప్రజల అవస్థలు పట్టించుకోని అధికారులు " అనే శీర్షికన గత బుధవారం సూర్య దినపత్రిక లో ప్రచురితమైన కథనానికి మిషన్ భగీరథ అధికారులు స్పందించారు. ఈ మేరకు నర్మాల గ్రామంలోని మిషన్ భగీరథ లీకేజీ పైపులకు మరమ్మతులు చేయించారు.సూర్య కు పలువురు గ్రామస్థులు ధన్యవాధాలు తెలిపారు



## జాన్సన్ గ్లోబల్ లో అంబరాన్నంటిన కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**

సోమవారము నగరంలోని జాన్సన్ గ్లోబల్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలో భాగంగా చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డి గార్లు కార్యక్రమాన్ని ప్రారంబించారు. చిన్నారులు శ్రీకృష్ణ, గోపిక వేషధారణలో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు.త ధుపరి చైర్మన్, డైరెక్టర్లు, పలువురు చిన్నారులతో కలిసి ఉట్టి కొట్టించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాలుపంచుకున్నారు. విద్యార్థులు కృష్ణుని శ్లోకాలు,గీతాలు పాడి నృత్యాలు చేసి చూపరులను ఎంతో అలరించారు. ఇందులో భాగంగా డైరెక్టర్ హరిక్రిష్ణ మాట్లాడుతూ శ్రీకృష్ణుని గొప్పతనాన్ని ఆయన లీలలను విద్యార్థులకు తెలియచేసారు పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలతో పండుగ వాతావరణం నెలకొందని విద్యార్థులు శ్రీకృష్ణుని గొప్ప తత్వాన్ని బోధనలను ఆకలింపు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలలో జాన్సన్ ఎపుడు ముందుంటుందని విద్యార్థులను ఇంతలా తయారు చేసిన వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు మరియు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియ చేశారు.

## ప్రభుత్వ దవాఖాన,మండల కేంద్రంలో రోగులకు అందుబాటులో ఉండాలి

**సూర్య ముస్తాబాద్**




ముస్తాబాద్ మండల కేంద్రములో ప్రైవేట్ దవాఖానలు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి.దీనివలన నిరుపేద రోగులకు ప్రభుత్వ వైద్యం అందడంలేదనీ నిరుపేద రోగులు వాపోతున్నారు.పోతూగల్ లో ప్రభుత్వ దవాఖాన ఉండటం వలన అక్కడికి వెళ్ళలేక చాలా మంది నిరుపేదలు ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోలేక పోతున్నారు.ప్రభుత్వ వైద్య సదుపాయం అందుబాటులో లేదని, పోతుగల్ వెళ్ళాలంటే నానా ఇబ్బందులూ పడుతున్నారు. నిరుపేద రోగులకు సరియైన వైద్యం అందాలంటే ప్రభుత్వ దవాఖాన మండల కేంద్రము లో ఉండాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మట్టి గణపతి ఏర్పాటు ఆదర్శనీయం

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పద్మనాయక కళ్యాణ మంటపం లో పద్మనాయక వెలమ సంక్షేమ మండలి వారి ఆధ్వర్యంలో వెలమ గణేష్ ఉత్సవ కమిటీ వారి నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్టి గణపతి ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటేశ్వర రావు,ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావు,మాజీ అధ్యక్షులు పురుషోత్తం రావు,ముప్పాళ్ళ రాంచందర్ రావు,మాజీ ఏ ఎం సి చైర్మెన్ దామోదర్ రావు, ఆర్టీఏ మెంబర్ సుధాకర్ రావు, పాక్స్ చైర్మన్ సాగర్ రావు,అల్లాల ఆనంద్ రావు,బోయిన్పల్లి హరి ప్రియ,సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి బిసి వర్గానికి చెందిన మహిళ కాబట్టే

# ఇంచార్జ్ మేయర్‌గా బాధ్యతలు ఇవ్వడం లేదు

## - బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ మేయర్ తన వ్యక్తిగత పర్యటన కోసం విదేశాలకు వెళ్లినారు నిబంధనల ప్రకారం మేయర్ దేశం దాటి పోయినపుడు స్థానికంగా పాలన పరమైన వ్యవహారాల కోసం డిప్యూటీ మేయర్ కు ఇంచార్జ్ గా నియమించాలి మేయర్ కనుక పదిహేను రోజులపాటు తన విధుల నుండి దూరంగా ఉండాల్సిన అవసరం వచ్చినప్పుడు మున్సిపల్ చట్టం 2019 ప్రకారం సెక్షన్ 34 (2) లో ఇంచార్జ్ ఇవ్వాలని స్పష్టంగా ఉంది కానీ రాజకీయ పరమైన కుట్రలో భాగంగానే డిప్యూటీ మేయర్ కు ఇంచార్జ్ బాధ్యతలు ఇవ్వడం లేదు. డిప్యూటీ మేయర్ బీసీ వర్గానికి చెందిన మహిళ కాబట్టి ఈ రాజకీయ వివక్ష గురిచేయడం ప్రజాస్వామ్యంలో మంచి పరిణామం కాదు. దీనిపైన బిసిలు స్పందించాలి కాబట్టే కరీంనగర్ లో ఉన్న బిసి సంఘాలు, బిసి కుల సంఘాల నాయకులుగా ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తూన్నాం అని బిసి సంఘాల నాయకుల రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్,



తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అది మల్లేశం పటేల్ లు అన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ లో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలిక సంస్థ మేయర్ ప్రభుత్వానికి లేదా జిల్లా కలెక్టర్ కి ఏలాంటి సమాచారం లేకుండా అమెరికా పర్యటన వెళ్లడాన్ని బీసీ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ నగరపాలిక సంస్థలో ఒక బిసి మహిళకు వివక్ష జరుగుతున్న విషయంలో జిల్లా కలెక్టర్ గారు స్పందించి డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి ఇంచార్జ్ మేయర్ గా తక్షణమే నియమించాలి లేదా ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా పోయిన మేయర్ వెంటనే ఇండియా కు రప్పించాలి. ఎందుకంటే వారికి ఓట్లు వేసిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కరీంనగర్ జ్వరాలతో వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కావున కరీంనగర్ ప్రజలను గాలికి వదిలేసి విదేశాలకు వెళ్లిన మేయర్ ను వెంటనే రప్పించాలని వారు అన్నారు. లేనిపక్షంలో కరీంనగర్ ఇబ్బందులు పడుతున్న ప్రజలతో మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుట్ల శంకర్, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర పెంట అజయ్ పటేల్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గారిగే కోటేశ్వర్, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొట్టే రమేష్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ చట్ల తిరుపతి ఉన్నారు.

## వయోవృద్ధుల, విశ్రాంత ఉద్యోగుల ఉచిత వైద్య శిబిరం

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లా కేంద్రం ఇంద్రానగర్ కాలనీలోని పెన్షనర్స్ భవన్‌లో 27వ తేదీ మంగళవారం కరీంనగర్ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు, విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయుర్వేద సీనియర్ వైద్యాధికారి డాక్టర్ సంజీవ్ కుమార్ ,హెూమియో సీనియర్ వైద్యాధికారి డాక్టర్ శేఖర్, కరీంనగర్ ఆయుష్ డిపిఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమీపంలోని పెన్షనర్స్ భవన్లో ఆయుర్వేద, హెూమియో వైద్యానికి సంబంధించిన వైద్యులు ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయనున్నట్లు వారు చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరం ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభమవుతుందని వారు పేర్కొన్నారు .బిపి ,షుగర్, మైగ్రేన్, కీళ్ల నొప్పులు, ఒళ్ళు నొప్పులు, ఆస్తమా, జ్వరం ,అన్ని రకాల దీర్ఘకాల వ్యాధులకు మందులు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి విశ్రాంతి ఉద్యోగులు, వయోవృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు ఉపయోగించుకోవాలని వారు తెలిపారు. అలాగే ఆయుర్వేద వైద్యులు డాక్టర్ సదానందం, డాక్టర్ అమర్నాథ్, నేచురోపతి వైద్యురాలు డాక్టర్ రజిత కూడా అందుబాటులో ఉంటారు.

## గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు

**సూర్య, ఇల్లందకుంట**



గడ్డి మందు తాగి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చిన్న కోమటిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే చిన్న కోమటిపల్లి గ్రామానికి చెందిన మూడేడ్ల రవికి ఇద్దరు కుమారులు కాగా పెద్ద కొడుకు సురేష్ ట్రాక్టర్ నడుపుతూ జీవనం సాగించేవాడని అయితే సురేష్ సరిగా పనిచేయక మద్యానికి బానిసై పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ ఉండేవాడని, ఈ నెల 18న సాయంత్రం ఐదు గంటలకు సురేష్ తనకు ఫోన్ చేసి గడ్డి మందు తాగానని చెప్పడంతో వెంటనే తన అన్న కొడుకు కు విషయం చెప్పి చికిత్స నిమిత్తం మమతా హాస్పిటల్ లో చేర్పించామని, పరిస్థితి విషమించడంతో అక్కడినుండి వరం గల్ అజార హాస్పిటల్ లో చేర్పించి చికిత్స ను అందించామని, అయితే పరిస్థితి మరి విషమించడంతో ఈనెల 25 న మెరుగైన చికిత్స నిమిత్తము హైదరాబాదుకు తీసుకుపోతుండగా మార్గమధ్యంలో చనిపోయాడని అతని తండ్రి మూడేడ్ల రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఇల్లందకుంట ఎస్సై రాజకుమార్ తెలిపారు.

## ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్లో పార్సిల్ల వేలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తేదీ :02-09-2024 సోమవారం రోజున ఉదయం 11:00గంటలకు కరంనగర్ బస్టాండ్ లాజిస్టిక్స్ కౌంటర్లో 40రోజులు పై బడిన పార్సిల్లను వేలంవేయుటకు నిర్ణయించనైనదని లాజిస్టిక్స్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవలని కోరారు.

## గణేష్ ఉత్సవాలపై అవగాహన సదస్సు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామలకు చెందిన గణేష్ కమిటీ సభ్యులు నిర్వహణ పై సోమవారం అవగాహన కల్పించారు. తిమ్మాపూర్ సిఐ స్వామి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన గణేష్ కమిటీ సభ్యులకు వినాయక చవితి పండుగ నిర్వాణపై నియమ నిబంధనల గురించి వివరించారు. ఈ సందర్భంగా సీఐ స్వామి మాట్లాడుతూ గణేష్ మండపాలు రోడ్డుకి అడ్డంగా ప్రజలకు,వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని,అనుమతి లేకుండా డీజే మండపాల్లో కానీ, నిమార్జనం రోజున ఉపయోగిస్తే డీజే వారితో పాటుగా మండపాల నిర్వాహకులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా రోడ్లు బ్లాక్ కావడం, ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా చేసుకోవాలని,గణేష్ మండపం వద్ద ఏదైనా అనుకోని ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు జరగకుండా వాటర్ డ్రమ్ములు, ఇసుక బకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు,ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు విజయవంతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎస్ఐ బెల్లం చేరాలు, వినాయక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేచర్ స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణంలోని నేచర్ పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి. విద్యార్థిని, విద్యార్థులు శ్రీకృష్ణుడు మరియు గోపికమ్మల వేషధారణలతో ముస్తాబై వచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తమ నృత్యాలతో పాటలతో విద్యార్థులను అలరించారు. ఈ వేడుకలలో ఉట్టి కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచినది. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు నేచర్ స్కూల్ యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

### శివాలయంలో ప్రత్యేక పూజలు

# నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణ కేంద్రంలోని పాతబజార్ శివాలయంలో శ్రావణమాసం సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు శ్రావణమాసం శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తదుపరి ఆలయ కమిటీ వారు,తదితర నాయకులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయి రుణమాఫీ చేయాలి

## - రైతు సంఘం నాయకులు చిట్కూరు శ్రీనివాస్ డిమాండ్

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణంలో రైతు సంఘం నాయకులు చిట్కూరు శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ ఇంతవరకు కొంత మేర కాలేదు అని తక్షణమే రుణమాఫీ కానీ రైతులను గుర్తించి వారికి రుణమాఫీ నిర్వహించాలని తెలిపారు. రైతుల రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతుందని తక్షణమే ఇటువంటి చర్యలు మానుకొని రైతులందరికీ న్యాయం చేసే విధంగా రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో ఆయన వెంట రైతులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మండలంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణంలోని పలు వార్డులలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి . ఈ సందర్భంగా పట్టణంలో పలు వీధులలో ఉట్టి కొట్టడం కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తపల్లి పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. సీతారాంపూర్, రేకుర్తి లలో ఘనంగా వేడుకలు నిర్వహించి యువతి యువకులు పిల్లలు ప్రజలు పెద్ద ఎత్తున వేడుకలను జరుపుకున్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ లో జరిగిన అక్రమాలను బయటికి తీసి

# అక్రమార్కులను కఠినంగా శిక్షించాలి

## - ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్

**సూర్య కరీంనగర్ టౌన్**



తెలంగాణ రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ కుంభకోణానికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని బ్రాహ్మణపల్లి యుగంధర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేద ప్రజలు వైద్యం కోసం ఉపయోగించే సీఎం రిలీఫ్ ఫండ్ లో కూడా కొన్ని ఆసుపత్రులు అవినీతి, అక్రమార్గాలకు పాల్పడడం సిగ్గుచేటైన చర్య అని ఇలాంటి ఆసుపత్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని బాధ్యులైన వారిపై కఠినమైన కేసులు నమోదు చేసి శిక్షించాలని యుగంధర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు రోగులకు చికిత్స అందించకుండానే నకిలీ బిల్లులతో సి.ఎం.ఆర్.ఎఫ్ నిధులుకొట్టేస్తు మోసాలకు పాల్పడుతున్నారని ప్రజల సొమ్మును లూటీ చేస్తున్న ఈ ఆసుపత్రులపై, ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. పేదల ప్రజలడబ్బులతో ప్రైవేట్ ఆస్పత్రులు నిర్వహిస్తున్న ఈ అక్రమ దందాను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్అందే విధంగా చర్యలు తీసుకోవాలని యుగంధర్ అన్నారు.

## పొన్నం రవిచంద్రకు స్వాగతం పలికిన నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**



లండన్ పర్యటన దిగ్విజయంగా పూర్తి చేసుకుని హైద్రాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా నంది అవార్డు గ్రహీత డాక్టర్ పొన్నం రవిచంద్రకు పూలబొకేతో పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్,చల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాచర్ల అంజి స్వాగతం పలికినారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
మంగళవారం 27 ఆగష్టు 2024



### శ్రీ సత్యసాయి నిత్యాన్నదాన షెడ్ పూర్తి

# నిర్మాణానికి ఎమ్మెల్యే కి వినతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, శ్రీ సత్యసాయి నిత్యాన్నదాన సేవా ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ నూతన ఆసుపత్రి, లో నిత్యాన్న ప్రసాద వితరణ కోసం అవసరమైన షెడ్డు నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని ట్రస్టు ప్రతినిధులు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందించారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన ట్రస్టు ప్రతినిధులు ఆస్పత్రిలో నిత్యాన్న ప్రసాదం వితరణ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ త్వరలోనే షెడ్ నిర్మాణాన్ని పూర్తిచేసేలా కృషి



చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రస్టు ప్రతినిధులు బట్టు రాజేందర్ మాట్లాడుతూ పాత బస్టాండ్ లోని సత్యసాయి నిత్యాన్న ప్రసాద సేవ 2020 లో జగిత్యాల అభివృద్ధి పనులలో భాగంగా రోడ్ల వెడల్పులో అప్పటివరకు వున్న వసతిని కోల్పోవలసి వచ్చిందనీ, అప్పటినుండి సత్యసాయి మందిరంలో వంటలు చేసి ప్యాకెట్స్ రూపంలో తెచ్చి హాస్పిటల్లో పంచుతూ ఆ సేవను యథావిధిగా కొనసాగిస్తూ వస్తున్నామన్నారు. ఇలా అధిక శ్రమ, వ్యయం వల్ల కలిగే ఇబ్బందిని గతంలోనే జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించి ఓల్డ్ హాస్పిటల్ లో ఖాళీ స్థలం లేని కారణంగా ఇప్పుడు నూతనంగా నిర్మించిన మాతాశిశు ఆసుపత్రి ఆవరణలో షెడ్ నిర్మాణానికి 5 లక్షలు కేటాయించి దాదాపు సగం వరకు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న షెడ్ ని పూర్తిగా నిర్మించి ఇవ్వవలసిందిగా, అవసరమైన ఆర్థిక వనరులను కేటాయించవలసిందిగా వినతి పత్రం అందించామన్నారు. సత్యసాయి సంస్థ నుండి కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, కోటగిరి మహేందర్ , అర్వపెల్లి ఆనంద్ , పూటూరి భాస్కర్ , గుండ రాజశేఖర్ , తాటిపర్తి దశరథ రెడ్డి , వంగల లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు.

## రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన మున్సిపల్ అధికారులు

**సూర్య- కోరుట్ల**



పట్టణంలో సోమవారం జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు ,పట్టణ ప్రజల ఫిర్యాదుల మేరకు పట్టణంలో పలు రెస్టారెంట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు ,కుళ్ళిపోయిన ఆహార పదార్థాలను స్వాధీన పరుచుకొని అట్టి కుళ్ళిన ఆహార పదార్థాలను డంపింగ్ యార్డ్ లో గుంత తీసి పూడ్చడం జరిగినది. అలాగే పరిశుభ్రత పాటించని యజమానులకు 32 వేల రూపాయలు జరిమానాలు విధించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ పట్టణంలో రెస్టారెంట్లు నిర్వహించే యజమానులు ప్రస్తుత వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని అంటూ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రతను పాటించాలని, నాణ్యమైన పరిశుభ్రమైన తాజా ఆహారాన్ని మాత్రమే ప్రజలకు విక్రయించాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని అన్నారు.లేనిపక్షంలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడంతో పాటు భారీ మొత్తంలో జరిమానాలు విధించడంతోపాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు . ఈ తనిఖీలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్ ,మున్సిపల్ సిబ్బంది జగ్గల రమేష్ ,సానిటర్ జవాన్ లు చిట్యాల గంగరాజు%శీ%, చిట్యాల రమేష్ , చిట్యాల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య -కోరుట్ల**



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కోరుట్ల పట్టణానికి ఏడు లక్షల నలభై ఎనిమిది వేల ఐదు రూపాయల విలువగల 28 సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు కోరుట్ల మండలానికి చెందిన నాలుగు లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల రూపాయల విలువగల 15 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షుడు చీటీ వెంకట్రావు ,మాజీ సర్పంచ్ దారిశెట్టి రాజేష్ ,కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ, సుధా వేణి భూమయ్య ,అన్వర్, నత్తి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న కలెక్టరేట్ వద్ద రైతులతో సిపిఎం ధర్నా

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో అర్హులైన రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీతో పాటు రైతు భరోసాను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న జగిత్యాల కలెక్టరేట్ వద్ద ధర్నాకు సి పి ఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. రైతులతో జరుగుతున్న ధర్నాలో భారీగా రైతులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ఇన్చార్జ్ లెల్లెల బాలకృష్ణ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కమిటీ సమావేశం జిల్లా ప్రజాసంఘాల కన్వీనర్ తిరుపతి నాయక్ అధ్యక్షతన జగిత్యాలలోని ప్రజాసంఘాల జిల్లా ఆఫీసులో సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన లెల్లెల.బాలకృష్ణ మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణమాఫీ అమలు కాకపోవటంతో ఆందోళనకు గురవుతున్నారని ప్రభుత్వం ఇప్పటివరకు అమలు జరిపిన మాఫీ 30 శాతం మంది రైతులకే వర్తిస్తుందన్నారు. రుణమాఫీ కోసం రైతులు బ్యాంకులు, రెవిన్యూ కార్యాలయాల చుట్టూ అర్హులైన రైతులు తిరుగుతున్నారని తెలంగాణ అన్నీ జిల్లాల్లో ఆధార్ రేషన్ కార్డును గమనంలోకి తీసుకొని రుణమాఫీ చేసినట్లు మంత్రులు ప్రకటించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చౌదరి, గర్వందుల రమేష్, మల్యాల సురేష్, వెలమలపల్లి వెంకటాచారి, ఇందూరి సులోచన, రజియా సుల్తానా, సిరికొండ చంద్రయ్య, కోమటి చంద్రశేఖర్, ఎండి రఫీక్, బచ్చల వినోద్, లింగంపల్లి కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణం లోని శ్రీ గ్రీన్ వుడ్ హై స్కూల్ లో ఉపాధ్యాయ-తల్లిదండ్రుల సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు నిర్వర్తించాల్సిన బాధ్యతలు గూర్చి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే ఉపాధ్యాయులతో పాటు,తల్లిదండ్రులు కూడా రోజులో కొంత సమయాన్ని తమ పిల్లలకు కేటాయించాలని కోరారు.పిల్లల సర్వతో ముఖాభివృద్ధి సాధించాలంటే తల్లిదండ్రులు తమ వంతు పాత్ర పోషించాలని,పిల్లల పట్ల అనుకూల వైఖరి ప్రదర్శిస్తూ,సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంచాలని,రోజులో ఒక గంట పిల్లలతో మాట్లాడుతూ వారు చేసే పనులను గమనిస్తూ, వారి యొక్క అభిరుచికి అనుగుణంగా తల్లిదండ్రులు పిల్లలను సన్నద్ధం చేయాలని ఆయన సూచించారు. విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకంగా ఉంటుందని దానిని బాధ్యతగా భావించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో తల్లిదండ్రులతో పాటు,విద్యార్థులు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కుంగ్-ఫూ, కరాటే పోటీల్లో ధర్మపురి విద్యార్థుల ప్రతిభ

**సూర్య ధర్మపురి:**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్స్ లో షావోలిన్ కుంగ్-ఫూ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రెండవ రాష్ట్రస్థాయి కుంగ్- ఫూ కరాటే పోటీల్లో ధర్మపురికి చెందిన డ్రాగన్ స్పోర్ట్ కుంగ్-ఫూ అకాడమీ విద్యార్థులు పలు విభాగాల్లో తమ ప్రతిభ కనబర్చి పలు పథకాలు సాధించినట్లు చీఫ్ ఇన్స్ట్రక్టర్ కస్తూరి ప్రవీణ్ తెలిపారు. అండర్ 10 సం. అల్ కలర్ బెల్ట్స్ కటాస్ విభాగంలో మహమ్మద్ హజ్రా సిల్వర్ మెడల్ సాధించగా ,హర్షిత్, మహాన్విత్ బ్రాంజ్ మెడల్స్, అండర్ 12 సం. కటాస్ విభాగంలో శ్రీవేద్ గోల్డ్ మెడల్ సాధించగా శ్రేయాంక్ సాయి, మనోహర్, అశ్వద్ధామ బ్రాంజ్ మెడల్స్, అండర్ 14 సం. బ్రౌన్ బెల్ట్ కటాస్ విభాగంలో అన్వేష్ గోల్డ్ మెడల్ సాధించగా, ప్రణవి, అభిరామ్ సిల్వర్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను డ్రాగన్ స్పోర్ట్ కుంగ్-ఫూ అకాడమీ ఫౌండర్ రాజమల్లు, అధ్యక్షులు రాజేందర్, ఉపాధ్యక్షులు మహేష్, కోశాధికారి నర్సింగరావు, సీనియర్ మాస్టర్ చంద్రయ్యలు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## కేంద్ర ఏకీకృత పెన్షన్ పథకం ప్రకటన సరికాదు

-టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

**సూర్య- కోరుట్ల**



కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ ఉద్యోగుల కోసం ప్రకటించిన ఏకీకృత పెన్షన్ పథకంను ఉపసంహరించుకోవాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ తమ సంఘం తరపున డిమాండ్ చేశారు.సోమవారం కోరుట్ల డివిజన్ టీ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో కేంద్ర ఏకీకృత పెన్షన్ పథకం ప్రకటన పై చర్చా వేదిక నిర్వహించారు.ఈ చర్చావేదిక కు ముఖ్య అతిథిగా హాజరైన హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ కేంద్రం చందాతో కూడిన పెన్షన్ పథకంను రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకుండా 25 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఉద్యోగులకు 50 శాతం పెన్షన్ గ్యారంటీ ఉంటుందని,సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబీకులకు 60 శాతం పెన్షన్ ఇస్తామని వెల్లడించడం శోచనీయమన్నారు.యూ.పి.ఎస్.విధానం లోపభూయిష్టంగ ఉందని,యూ.పి.ఎస్.అమలిప్రకటన ను కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు.పలువురు వక్తలు మాట్లాడుతూ పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ చర్చా వేదిక కు జిల్లా పెన్షనర్ల సహాయ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి సంధాన కర్తగా వ్యవహరించగ కోరుట్ల పెన్షనర్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,ఉపాధ్యక్షుడు ఎండి.సైఫోద్దీన్ కోశాధికారి ఎన్.లక్ష్మీనారా యణ, చిలుక గంగారాం, రాజయ్య,సాబితలి,శ్రీరాములు,కోరుట్ల, కతలపూర్, మేడిపల్లి యూనిట్ల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో ఘనంగా కోర్వి క్రిష్ణ స్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు

**సూర్య మల్యాల.**

హైదరాబాద్ తొలి మేయర్ స్వర్గీయ కోర్వి క్రిష్ణ స్వామి ముదిరాజ్ 131 వ జయంతి వేడుకలు సందర్భంగా మల్యాల మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నాయకులు సోమవారం మల్యాల బ్యాంక్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి ముత్యం పేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ముదిరాజ్ సంఘ మహాసభ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు పులి నర్సయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఉత్తేం మహేష్ మండల అధ్యక్షులు బొజ్జ నర్సయ్య చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ నీలం రవి ఆయా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.





సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
పెద్దపల్లి
మంగళవారం 27 ఆగష్టు 2024 5


# జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిద్దాం

## - సమావేశంలో పలువురు జర్నలిస్టుల పిలుపు



**సూర్య - సుల్తానాబాద్**

జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిద్దామని సుల్తానాబాద్ సీనియర్ జర్నలిస్టులు సాదుల సుగుణాకర్, టీ.కే .శ్రీనివాస్, సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, న్యాతరి శ్రీనివాస్, మెరుగు యాదగిరి, బోయిరి అశోక్ ,టి.కే. రమేష్ తోట్ల తిరుపతి యాదవ్ తదితరులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వైశ్య భవన్ లో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో జర్నలిస్టుల ఐక్యత కోసం పలు తీర్మానాలు చేయడం జరిగింది. సమావేశంలో జర్నలిస్టుల హక్కుల కోసం నివేషణ స్థలాలు హెల్త్ కార్డులు అక్రిడియేషన్ కార్డులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు జర్నలిస్టుల భద్రత ప్రమాద బీమా జర్నలిస్టులపై దాడుల పట్ల చర్యలు ప్రెస్ క్లబ్ ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో పలువురు జర్నలిస్టుల అభిప్రాయాలను తీసుకొని చర్చించడం జరిగింది. సమావేశంలో ముఖ్యంగా జర్నలిస్టులకు ప్రెస్ మీట్ సమయంలో అగౌరవ పరచడం, కుర్చీలు వేయక అవమానించడం, జర్నలిస్టులపై చులకన భావంగా చూడడం వంటి వాటిపై సహించేది లేదని సమావేశంలో తీర్మానించనైనది. ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు జర్నలిస్టులందరూ ఐక్యంగా ముందుకు వచ్చి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. జర్నలిస్టులకు వార్త సేకరణ విషయంలో జరిగే అవమానాలు దాడులపై కూడా సమావేశంలో చర్చించి ఐక్యంగా ఎదుర్కొనేందుకు పలు నిర్ణయాలను తీసుకున్నట్లు వారు స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటు తర్వాత వాట్సప్ వార్తల నిషేధం పై ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్లేం దుకు ప్రతి ఒక్క జర్నలిస్టు ముందు కు రావాలని సమావేశంలో నిర్ణయించారు. జర్నలిస్టుల నిధి సమాలోచనలు చేసి నిర్ణయం తీసుకోనున్నట్లు వారు తెలిపారు. సమాజంలో జరిగే అవినీతి అన్యాయాలపై జర్నలిస్టులు అందరూ కలిసిక ట్టుగా వార్తలుసేకరించి ప్రజలకు న్యాయం జరిగే విధంగా తగు న్యాయం చేయుట కొరకై సమావేశంలో కీలక నిర్ణయాలను తీసుకొని అమలుపరచనున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సూర్య పత్రిక జర్నలిస్ట్ సామల రాజేందర్ ప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జంజీరాల లక్ష్మణ్, మంద నాగార్జున, పల్లా మహేష్, ముంజ శ్రీనివాస్, సామల రాజేంద్ర ప్రసాద్, బోయిని వినోద్, కల్లేపల్లి దేవేందర్, ఆకుల కరుణాకర్, సుంక మహేష్, మంథని రమేష్, కట్ట సత్యం, రాపోలు రాజు, చొప్పరి సుమన్, కుర్మ అరుణ్, ఎల్లె శివ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు షరతులు లేని రుణమాఫీని అమలు చేయాలి

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్



**సూర్య-పెద్దపల్లి టౌన్04:**

తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు షరతులు లేని రుణమాఫీని అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ డిమాండ్ చేశారు. పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో జిల్లా కార్యవర్గ సమావేశ%శీ% జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలవైన శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులను, బడుగు బలహీనవర్గాలను మోసం చేసిందని, ప్రజలు ప్రజా ప్రభుత్వం వైపు మొగ్గుచూపి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, ఎన్నికల్లో ప్రజలకు, రైతులకు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల రుణమాఫీ పై రైతుల్లో నెలకొన్న ఆందోళన ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లడానికి ఈనెల 27న అన్ని కలెక్టరేట్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నిర్వహిస్తున్న ఆందోళనకు సిపిఐ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టి అధిక ధరలు దేశ ప్రజలపై ఆపాదించిందని, దానికి నిరసనగా వచ్చేనెల రెండో తారీకు నుండి అధిక ధరలపై కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన ఉన్నామని తెలిపారు. అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ వచ్చిందని సెప్టెంబర్ 11 నుండి 17 వరకు తెలంగాణ రాష్ట్రంలో అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ వారి ఆశయ సాధన కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అలాగే ట్యాంకుబండ్ పై మొగ్దూం మొహినుద్దీన్, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి విగ్రహాలను ఒకే చోట ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహకార దర్శి గోశిక మోహన్, రామగుండం నగర కార్యదర్శి కనకరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోడం స్వామి, తాళ్లపల్లి మల్లయ్య, గౌతమ్ గోవర్ధన్, ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి కదారి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి

# నిర్వహణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య మంథని**



మంథని గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 2024-2026 రెండు సంవత్సరాల కాలపరిమితికి గణేష్ నవరాత్రుల నిర్వహణ కమిటీని సోమవారం ఉత్సవ సమితి కార్యాల యంలో సమా వేశాన్ని నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్షునిగా కొమురోజు చంద్ర మోహన్, ఉపాధ్యక్షులుగా ఓల్లాల వెంకటేశ్వర్లు, రేపాల ఉమాదేవి, కార్యదర్శిగా పెండ్యాల రామ్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా బండారి రాజేశం, ఓల్లాల అశోక్, ఆర్థిక కార్యదర్శిగా సిరిపురం రమేష్, కార్యవర్గ సభ్యులుగా కొమురోజు వేణు, గుడిమళ్ల కుమార్, కొమురోజు మధుకర్, మాడిశెట్టి సురేందర్, ఓడ్నాల సహేందర్, రేపాల రమేష్, కొమురోజు సుమన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారుగా ఓడ్నాల శ్రీనివాస్, వికే రవి, కొమురోజు శ్రీనివాస్, కొమురోజు మారుతి, కజ్జం శంకర్‌లు నియామ కమయ్యారు.ఈ కార్యక్రమంలో గాంధీచౌక్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీవాణి స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**




శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకులను పురస్కరించుకొని స్థానిక 8వ కాలనీలోని శ్రీ వాణి పాఠశాలలో చిన్నారులు గోపిక, రాధ కృష్ణ వేషాధారణలతో అందరిని అలరించారు. కృష్ణుడి పాటలకు చిన్నారులు నృత్యానికి ప్రదర్శనలు ఇచ్చారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు పాల్గొని చాలా ఆనందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లక్ష్మణ్ కుమార్ ప్రిన్సిపాల్ మేడమ్ మానస ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అశోక్, సంధ్య, లక్ష్మి , పి. శారద, యు. శారద, శైలజ, కవిత, సోఫియా, లత, స్రవంతి, సంధ్య, రసన్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖనిలో సోమవారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సి.ఎం. ఆర్.ఎఫ్ చెక్కులను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ పంపిణి చేశారు.నియోజకవర్గంలోని ప్రజలకు ఏ ఆపద వచ్చిన నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేట్ మారెల్లీ రాజిరెడ్డి,పట్టణ అధ్యక్షులు గుండెటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా

## - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి పట్టణం మసీద్ చౌరస్తా నుండి అమర్ చంద్ విగ్రహం వరకు, పైడబజార్ నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు రోడ్డు విస్తరణ, ఎల్లమ్మ గుండమ్మ చెరువు హనుమాన్ టెంపుల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ టెంపుల్ వరకు రోడ్ల నిర్మాణం కోసం జరుగుతున్న పనులపై మున్సిపల్ కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో అంతర్గత రోడ్లను కలుపుతూ సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వేసే ఆలోచన చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన రహదారుల వెంట సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో మాదిరిగా కాకుండా రోడ్ల నిర్మాణలు డిజిటలైజేషన్ సిస్టంలో వేసేలా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని రోడ్ల విస్తరణకు చర్యలు చేపడతామన్నారు. వచ్చే నెలాఖరులోగా పట్టణంలోని ప్రతి వార్డులో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు దశల వారిగా ప్రారంభించి త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు

# 50 వేల రూపాయల విరాళం అందజేత

**సూర్య మంథని**

మంథని పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు కొత్త రామయ్య చారిటబుల్ ట్రస్ట్ తో ఆయన కుమారుడు కొత్త శ్రీనివాస్ గుప్తా 50 వేల రూపాయల విరాళం అందజేశారు. శ్రీనివాస్ గుప్తా తండ్రి గారి జ్ఞాపకార్థం వారి పేరు పైన కొత్త రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు ఈ కార్యక్రమంలో భాగంగా ప్ర ప్రథమంగా శిశు మందిర్ పాఠశాల పాలకవర్గం మరియు కార్యదర్శి మాడిశెట్టి సురేందర్ గారి వినతి మేరకు శిశు మందిర్ లో వెంటిలేటర్స్ కొరకు 50వేల రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు.అలాగే శిశు మందిర్ పాలకవర్గానికి సూచన చేస్తూ భవిష్యత్తులో శిశుమందిర్ లో చదువుకునే పిల్లల సంఖ్య పెంచాలని, ఉన్నత విద్య అంది%శీ%చాలని కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఉన్నత విద్య అందివ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్ గుప్తా, కొత్త సత్యనారాయణ, విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి బొడ్డు వెంకటేష్,, తూర్పాటి రాము, గర్రెపల్లి వెంకన్న, మాడిశెట్టి సురేందర్, నరేందర్ రెడ్డి, రాజమౌళి గౌడ్, జనగాం రాజు, కోరవేణి శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# తాగూర్ కళాశాలపై చర్యలేవి...?

- కళాశాలలో అనుమతులు లేకుండా హాస్టల్ నిర్వహణ.
- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దృష్టికి తీసుకెళ్లిన చర్యలు శూన్యం
- సరైన వసతులు లేకుండా కళాశాల నిర్వహణ
- ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు





**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఒక విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలంటే విద్యాసంస్థతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది కూడా దానికి అర్హులై ఉండాలి. కానీ బాన్సువాడ విద్యాసంస్థలు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఎ ఒక్క కళాశాలలో, పాఠశాలలో సరైన వసతులు లేవు. కనీసం టాయిలెట్స్ లేక విద్యార్థులు బయటకు వెళ్లే పరిస్థితి. కొన్ని కళాశాలలో సరైన సిబ్బంది లేదు. కానీ అర్హులైన వారి సర్టిఫికెట్స్ చూపిస్తూ తరగతులు మాత్రం అర్హత లేని వారితో నిర్వహిస్తున్నారు. కొన్ని కళాశాలలో పరిమితికి మించి అడ్మిషన్స్ తీసుకుంటున్నారు. ఇదంతా కూడా జిల్లా విద్యాధికారులకు తెలియంది కాదు. ఇవన్నీ కూడా కళ్ళకు కట్టినట్టు కన్పిస్తున్న మామూళ్ళ మత్తులో పడి లక్షలకు లక్షలు దండుకుంటూ ఇష్టానుసారంగా అనుమతులు ఇచ్చేస్తున్నారు.

– స్పందించని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి.

ఇటీవల సూర్య నేటి దిన పత్రికలో బయటపడ్డ తాగూర్ కళాశాల బాగోతం శీర్షికతో వార్త వెలువడింది. అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా బాయ్స్ కి, గర్ల్స్ కి వేరు వేరు హాస్టల్ నిర్వహిస్తున్నారు. బాలికల హాస్టల్లో దాదాపు 140 విద్యార్థులు, బాయ్స్ హాస్టల్ లో దాదాపు 90 మంది విద్యార్థులు ఉంటున్నారు. గర్ల్స్ హాస్టల్ తాగూర్ కళాశాల మొదటి అంతస్థులో నిర్వహిస్తుండగా, బాయ్స్ హాస్టల్ మాత్రం బాన్సువాడ పట్టణంలోని టీచర్స్ కాలనీ లో నిర్వహిస్తున్నారు. వీటికి ఎలాంటి అనుమతులు లేవు.. కానీ కాసులకు కక్కుర్తి పడుతూ విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు.

అనుమతుల గురించి పక్కన పెడితే కనీసం ఈ హాస్టళ్లలో వార్డెన్ కూడా లేకుండా, ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా నిర్వహిస్తుండటం గమనార్హం. ఇదే విషయమై హాస్టల్ విద్యార్థులను వారి బాగోగుల గురించి అడగగా విస్తుపోయే నిజాలు బయటకి వచ్చాయి. స్థానిక టీచర్స్ కాలనీలో బాయ్స్ హాస్టల్ నిర్వహిస్తున్నారని, ఇక్కడ ఎలాంటి వంట గది లేదు. గర్ల్స్ కి,




బాయ్స్ కి కళాశాలలోనే ఉందని, కేవలం విద్యార్థులు పడుకోడానికే బాన్సువాడ లో హాస్టల్ ఉందని, రోజు కళాశాలకి వెళ్లాలంటే కళాశాల యాజమాన్యం ఆటోల్లో తీసుకెళ్తారని, ప్రతిరోజు ఉదయం 8 గంటలకి వెళ్లి రాత్రి 8 గంటలకు తిరిగి వస్తామని అన్నారు. అలాగే తాగూర్ కళాశాలలో అని అడ్మిషన్ తీసుకోని అదే హాస్టల్ లో విద్యార్థులను ఉంచుతూ ఇక్కడ అర్హులైన టీచింగ్ సిబ్బంది లేకపోవడంతో క్లాస్ ల కోసం బాన్సువాడలో ఇంకో కళాశాలకి తరలిస్తున్నారు. అలాగే తాగూర్ కళాశాలలో కనీసం ఫ్యాన్లు కూడా లేవని, బాయ్స్ హాస్టల్ అయితే మరి దారుణంగా ఉందని, పడుకోడానికి ఒక పెద్ద హాల్, మరో రెండు చిన్న రూములు మాత్రమే ఉన్నాయని, బాత్రూంలు అయితే మరి దారుణమైన పరిస్థితి ఉందని, అందులోనే బిక్కు బిక్కుమని ఉంటున్నామని అన్నారు. కనీసం ఆదివారం రోజు కూడా సెలవు ఇవ్వకుండా కళాశాలకి వెళ్లి చదువుకోవాలని, కనీసం ఆడుకోవడానికి సమయం ఇవ్వడం లేదని వాపోయారు. ఇదే విషయమై ఇంటర్మీడియట్ జిల్లా అధికారికి ఆదివారం కూడా కళాశాలకు ఆటోలో తీసుకువెళ్తున్న దృశ్యాలు పంపగా ఎలాంటి జవాబు లేదు. ఇంత జరుగుతున్న, ఇన్ని సార్లు అధికారి దృష్టికి తీసుకువెళ్లిన మౌనం పాటిస్తున్నారు అంటే కళాశాలల యాజమాన్యాలు ఎంత ముట్టచెప్తున్నారో అర్థం అవుతుంది.

**కలెక్టర్ సార్.... మీరైనా స్పందించండి**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం తాడ్కోల్ శివారులోని తాగూర్ కళాశాలలో ఎలాంటి అనుమతులు లేకుండా కళాశాలలో, బాన్సువాడ టీచర్స్ కాలనీలో హాస్టల్ నిర్వహిస్తున్నారు. ఈ విషయం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దృష్టికి తీసుకెళ్లినా సరైన చర్యలు తీసుకోవడం లేదు. పైగా నిజాన్ని నిర్భయంగా చెప్తుంటే విలేకరిపై కేస్ పెడతామని బెదిరింపులకు పాల్పడు తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ దృష్టి సారించి అనుమతులు లేకుండా నడుపుతున్న హాస్టళ్ళని సీజ్ చేసి, కళాశాల యాజమాన్యంపై, ఇంటర్మీడియట్ జిల్లా అధికారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

## - కాంగ్రెస్ నాయకుల డిమాండ్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని వివిధ కుంటల, చెరువుల భూములను పలు వురు అక్రమంగా కబ్జా చేశారని, వారిపై అధికారులు చర్యలు తీసు కోవాలని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఏం – 16 ఉప కాలువ మాజీ వైస్ చైర్మన్ సొల్లు బాబు, కాంగ్రెస్ నాయకులు కొలిపాక శంకర్ లు డిమాండ్ చేశారు. సోమవారం వారు విలేకరు లతో మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో సాగు, తాగు అవసరాల కోసం మోడల్ చెరువు, గుండ్ల చెరువు, గంగోని కుంట, బట్టోని కుంట, చంద్రవానికుంట, పీతిరుకుంట, ఎర్రకుంటలు గతంలో ఉండేవని అన్నారు. జమ్మికుంట రోడ్ లోని చంద్రవాని కుంట స్థలాన్ని పలువురు కబ్జా చేసి ఇల్లు నిర్మించు కున్నారని అన్నారు. మరి కొంత మంది ఎఫ్టిఎల్ ప్రాంతంలో, బఫర్ జోన్ లో కూడా నిర్మాణాలు చేపట్టారని, వెంటనే ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ చేసి కుంటను కాపాడాలని అన్నారు. ఎర్రకుంట దాదాపుగా అన్యాక్రాంతమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాత వాడ సమీపంలో ఉండే గంగోని కుంట స్థలం కూడా చాలా మటుకు ఆక్రమణకు గురైందని, గతంలో అధికా రులు ఆక్రమించిన వారిపై కేసులు నమోదు చేశారని, అధికారుల నిర్లక్ష్యం మూలంగా కొంత మంది గంగోని కుంట స్థలాన్ని ఆక్రమించుకుంటున్నార ని అన్నారు. డిబిఎం 16 ఉప కాలువ గతంలో 33 ఫీట్ల వెడల్పుతో ఉండేదని, ప్రస్తుతం కాలువ వెడల్పు పూర్తిగా తగ్గిపోయిందని, వెంటనే చిన్న నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి కాలువ హద్దులను నిర్ణయించి ఆక్రమణకు గురికాకుండా చూడాలని, ఆ కాలువ ద్వారా గుండ్ల చెరువుకు నీరు లభిస్తుందని అన్నారు. బుడగ జంగం కాలనీలోని బట్టోని కుంట కూడా చాలా మటుకు కొంతమంది పలుకుబడి కలిగిన వ్యక్తులు కబ్జాలు చేశారని, వెంటనే అధికారులు స్పందించాలని కోరారు. కబ్జాలలో కూడా కొంత మంది టెక్నికల్‌గా అధికారులకు దొరకకుండా



ఉండేం దుకు ఒక స్థలాన్ని కొన్ని రోజుల్లోనే ముగ్గురు, ఒకరి తర్వాత ఒకరు కొనుక్కొని లింకు డాక్యుమెంటును సంపాదిస్తున్నారని వారు ఆరోపి ంచారు. హుజురాబాద్ పట్టణంలో హనుమాన్ గుడి స్థలాన్ని, ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని, ఉన్నత పాఠశాల స్థలాన్ని విడిచి పెట్ట కుండా కబ్జాలు చేశారని అన్నారు. దరాబాద్ లో కబ్జాలపై చర్యలు తీసుకున్నట్లుగానే హుజురా బాద్ లో కూడా ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుండి కాపాడడానికి అధికారులు కఠినంగా వ్యవ హరించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సంబంధిత ప్రభుత్వ అధికారులు కబ్జా భూములను కాపాడడానికి చర్యలు చేపట్టకపోతే ఆందోళన చేయడం జరుగుతుందని వారు హెచ్చరించారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోనిరంగాపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ తెలిపారు. పేకాట ఆడుతున్న రాజు, మధు . అశోక్ , ప్రసాద్ లను పట్టుకొని వారి దగ్గర నుండి 5.400 రూపాయలు పేక ముక్కలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసిన ఫ్యాన్ తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారి పైన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు

## బిజెపి బలోపేతానికి కృషి

**-జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గం లో బిజెపి బలోపేతానికి కృషి చేయాలని బిజెపి జిల్లా ప్రధా న కార్యదర్శి తాళ్లపల్లి శ్రీని వాస్ గౌడ్ అన్నారు. సోమ వారం హుజురాబాద్ పట్టణ ంలో బిజెపి సభ్యత్వం నమో దు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి సంస్థాగత బలోపేతం కొరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం సెప్టెంబర్ నెలలో దేశవ్యాప్తంగా ప్రారంభం కానున్నదని అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం గల కార్యకర్తలు బిజెపికి ఉన్నారని ఆయన అన్నారు. బిజెపి ని నియోజకవర్గంలో నెంబర్ వన్ స్థాయిలో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, ఫ్లోర్ లీడర్ పైళ్ల వెంకట రెడ్డి, నాయకులు నల్ల సుమన్, కొలిపాక శ్రీనివాస్, సహా ప్రముఖ్ యాం సాని శశిధర్, నరాల రాజశేఖర్, తూర్పాటి రాజు, వొడ్నాల విజయ్, గంగి శెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, పోతుల సంజీవ్, యాళ్ల సంజీవ రెడ్డి, అంకటి శ్రీనివాస్, తిప్పబత్తిని రాజు, గంట సంపత్, పైడాకుల కొము రయ్య, శక్తి కేంద్ర ఇంచార్జ్ కొలిపాక వెంకటేష్, మోలుగురి నాగరాజు, రాపాక రాజు, క్యాస వెంకటేష్, గుండేటి భార్గవ్, పైడాకుల సదయ్య, నల్ల అజయ్, దేవేంద్ర, రమణ, కుసుమ సమ్మయ్య, మోలుగురి రాజు, కొండల్ రెడ్డి, గుర్రం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్ లో హమాలీలకు గది ఏర్పాటు

**- ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన హమాలీలు**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రైతు బజార్ లో హమాలీ కూలీలకు ప్రత్యేక గది ఏర్పాటుకు గతంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రాన్ని అంద జేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రైతు బజార్లో హమాలీ కూలీల కోసం ప్రత్యేక గదిని కేటాయించారు. కాగా ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను హామాలీలు కలిసి శాలువాతో సత్కరించి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంకం సతీష్,హమాలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వ ర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కొలనూర్ మార్గదర్శి విద్యానికేతన్ హై స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులకు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉట్టిని కొట్టి ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మండల చిరంజీవి, ఉపాధ్యాయులు తిరుపతి,భూమేష్, అరుణ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆడిషినల్ క్వాంటం చెల్లింపులపై వివరణ

**సూర్య జగిత్యాల**

తాజాగా పదవీవిరమణ చేసిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు అడిషనల్ ఖ్వా0టం పెన్షన్ చెల్లింపులపై వివరణ లు కోరుతున్న దృష్ట్యా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఇలా వివరించారు. సోమవారం ఆయన సీనియర్ సిటీజేన్స్ జిల్లా అసోసియేషన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వయసును బట్టి బేసిక్ పెన్షన్ పై అదనంగా చెల్లిస్తారు. ఆడిషినల్ క్వాంటం పైన కూడాఅప్పటి కరువుభత్యం శాతం ప్రకారం చెల్లిస్తారని హరి ఆశోక్ కుమార్ పదవీవిరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల,ఉపాధ్యాయుల సమాచారం కోసం వివరించారు.ఈ సమావేశంలో జిల్లా సహాయ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి,కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకుబ్,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతో ప్రజలను ఇబ్బంది పెడుతున్న సెస్ పాలకవర్గం

**- కాంగ్రెస్ అధికారంలో వచ్చిన నాటి నుండి కావాలనే కరెంటు కోతలు**

**- సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలో అకారణంగా కరెంటు కోతలు అమలు చేస్తూ సెస్ పాలకవర్గం ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తోందని సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి ఆరోపించారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్ లో గల సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి సెస్ పాలకవర్గం రాజకీయ కక్షతో కరెంటు కోతలు అమలు చేస్తూ ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తోందని ఆరోపించారు. గత 15 రోజులుగా పాలకవర్గం ప్రకటితంగా చేస్తున్న విద్యుత్తు కోతలతో దోమలు విజృంభించి విష జ్వరాలతో కార్మిక వాడలు అల్లాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలతో కార్మిక వాడలు దోమలతో సహవాసం చేయాల్సి వస్తుందని, ఫలితంగా ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. విద్యుత్ కోతలపై సెస్ అధికారులకు ఫోన్ చేస్తే కనీసం సరైన సమాధానం కూడా చెప్పడం లేదని ఆయన ఆరోపించారు. రాజకీయ కక్షలతో జనాలను ఇబ్బంది పెట్టడం సరైన విధానం కాదని సెస్ పాలకవర్గంపై పంతం రవి ధ్వజమెత్తారు. కార్మిక వాడలైన బివైనగర్ లో బస్తి దవాఖాన ఏర్పాటుచేసి విష జ్వరాల బారిన పడుతున్న ప్రజలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై స్థానిక నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి స్పందించి వెంటనే కార్మిక వాడల్లో బస్తి దవాఖాన ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కావాలని విద్యుత్ కోతలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న సెస్ పాలకవర్గం వెంటనే తన విధానాలను మార్చుకోవాలని, లేనట్లయితే పెద్ద ఎత్తున సెస్ కార్యాలయం ముందు ఆందోళన,పోరాటాలు చేస్తామని పంతం రవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్య వేణు,అడిచర్ల రాజు, సదానందం,ఎగుర్ల మల్లయ్య, గాజుల లింగం తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఘనంగా కాలబైరవ స్వామి హెూమం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర స్వామి కాలభైరవ దేవాలయంలో సోమవారం రోజున కాలభైరవ స్వామి హెూమం ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్ శ్రీ భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర స్వామి కాలభైరవ స్వామి దేవాలయంలో ప్రతి బహుళ అష్టమి రోజున కాలభైరవ స్వామి హెూమం ఘనంగా నిర్వహిస్తున్నారు.దేవాలయ ఆవరణలో కాలభైరవ హెూమం వేదమూర్తులైన బ్రాహ్మణోత్తముల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.స్వామివారికి మంగళ హారతులతో మహా ప్రసాదాన్ని సమర్పించారు.వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## డిజె సీజ్

**యజమానితో పాటు నిర్వాహకులపై కేసు నమోదు**

**సూర్య తంగళ్లపల్లి**



అంకిరెడ్డి పల్లి గ్రామంలో అక్రమంగా అర్ధరాత్రి డీజే సిట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు తంగళ్ళపల్లి ఏఎస్సై చంద్రమౌళి,పోలీసు సిబ్బంది ప్రశాంత్,సతీష్ లతో కలిసి అంకిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లగా అక్కడ డీజే నిర్వహించి ప్రజల యొక్క ఆరోగ్యానికి హాని కలిగేలా పెద్ద పెద్ద శబ్దాలతో డిజెతో నిర్వహిస్తున్న సౌండ్ సిస్టంలను సీజ్ చేయడం జరిగిందని,దారి పైన గుమికూడి రాకపోకలకు అంతరాయం కలిగించి న్యూసెన్స్ చేసిన డీజే యజమానితోపాటు నిర్వాహకులపై కేసు నమోదు చేయడం జరిగిందని,డిజె సిస్టం తో పాటు వాహనాన్ని కూడా సీజ్ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై డి.సుధాకర్ మాట్లాడుతూ డీజే యజమాని నేరెళ్ల కు చెందిన మిరుపాల సతీష్,నిర్వాహకులు ముగ్గురిపై కేసు నమోదు చేశామని, అనుమతులు లేకుండా పెద్ద శబ్దాలతో డీజేలు పెట్టిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని,డీజే నిర్వాహకులు ప్రజల యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని శబ్ద కాలుష్యాన్ని సృష్టించకుండా ఉండాలని,ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ని శ్రీ సరస్వతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చిన్నారులు కృష్ణుడు,గోపిక వేషధారణలతో వచ్చి కృష్ణాష్టమిని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ విష్ణుమూర్తి శ్రీకృష్ణుడు గా ఎనిమిదవ అవతారంగా దేవకి వసుదేవతలకు కృష్ణపక్షము, అష్టమితిథి,రోహిణి నక్షత్రంలో జన్మించడం జరిగిందని,శ్రీకృష్ణుని జన్మదినంను గోకులాష్టమి,శ్రీ కృష్ణ జన్మాష్టమి,ఉట్ల పండుగ అని కూడా చెప్పడం జరుగుతుంది.శ్రీకృష్ణుని పూజించే విధానము పగలు అంతా ఉపవాసం ఉండి సాయంత్రం వేళలో పూజలు చేయడం జరుగుతుందిఅని,శ్రీకృష్ణునికి శ్రావణమాసంలో దొరికేటువంటి కూరగాయలు,అటుకులు నైవేద్యంగా సమర్పించడం జరుగుతుందని,శ్రీకృష్ణున్ని ఉయ్యాలలో పెట్టి పాటలు పాడడం జరుగుతుంది.వీధుల్లో ఉట్టి కొట్టడం జరుగుతుందని అందుకే దీనిని ఉట్ల పండుగ అని కూడా చెప్పడం జరుగుతుంది.శ్రీకృష్ణుని జయంతి రోజున వ్రతాన్ని చేసిన భూలోకంలో గోదానం చేసిన ఫలితం దక్కుతుందని,కురుక్షేత్రంలో సువర్ణ దానం చేసిన ఫలితం దక్కుతుంది.కలియుగంలో కల్మషాన్ని హరించి పుణ్యాలను ప్రసాదించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి,లత రెడ్డి,ప్రీమియర్ ఇంచార్జ్ పద్మశ్రీ,సరిత, వాణి, కీర్తన, శిరీష, స్రవంతి, ప్రణయ్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## విష జ్వరంతో వ్యక్తి మృతి

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన మారు లక్ష్మారెడ్డి(74) అనే వ్యక్తి విష జ్వరంతో బాధపడుతూ మృతిచెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన మారు లక్ష్మారెడ్డి స్థానికంగా వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.గత వారం రోజుల నుండి జ్వరంతో బాధపడుతూ ఇంటి వద్దనే ఆర్ఎంపి వద్ద చికిత్స తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం జ్వరంతోనే బాధపడుతూ మృతి చెందాడు. లక్ష్మారెడ్డి విష జ్వరంతోనైనా లేక డెంగీ తో మృతి చెంది ఉంటాడని గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి భార్య జనవ్వ, కుమారుడు తిరుపతి కూతురు రమణలు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## వివేకానంద విద్యానికేతన్‌లో కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అశోక్ నగర్ లోని వివేకానంద విద్యానికేతన్ హైస్కూల్ లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సిరిసిల్ల వివేకానంద విద్యానికేతన్ హై స్కూల్లో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలలో బాగంగా వంద మంది విద్యార్థులు గోపికలు,కృష్ణుని వేశాదరణలతో, కోలాటలు,సా%శీ%స్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం చిన్నారులు ఉట్టిని కొట్టారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, కరస్పాండెంట్,ప్రిన్సిపల్, బుచ్చా రావు, మహేందర్ రెడ్డి,ఉపాధ్యాయులు శ్రీనివాస్,రామచంద్రం పాల్గొన్నారు.

## మా ఊరికి తారు రోడ్డు వేయండి

**- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన మంగళపల్లి గ్రామస్తులు**

**సూర్యకోనరావుపేట**



మా ఊరికి తారు రోడ్డు వేయాలని కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామస్తులు సోమవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గత కొన్నేళ్లుగా మంగళపల్లి గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని, ఇప్పటివరకు మా గ్రామానికి తారు రోడ్డు కూడా దిక్కు లేదని, బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అలాగే గ్రామంలో మున్నూరు కాపు సంఘం భవనం, స్కూలు ప్రహరీ గోడ నిర్మాణానికి, పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేలు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బీకి రోడ్డుకు రూ. కోటి 30 లక్షలకు ఎస్టిమేట్ పంపించామని, త్వరలోనే నిధులు మంజూరై అనుమతులు వస్తాయని తెలిపారు. మంగళపల్లె గ్రామానికి తారు రోడ్డు నిర్మాణం చేసి గ్రామస్తుల చిరకాల కోరికను తీరుస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేస్తానని త్వరలోనే పనులను ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాదవేణి బాలరాజు,శేఖర్,మల్లేశం, పరశురాములు,రెడ్డి,మల్లయ్య,కిష్టయ్య,రాజిరెడ్డి,దేవరెడ్డి,లక్ష్మయ్య,మల్లయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పాత మార్కెట్ ఏరియాలో నూతనంగా నిర్మించిన మైసమ్మ దేవాలయంలో ఈనెల 28న విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీ రాఘవేంద్ర కూరగాయల దుకాణం అసోసియేషన్ అధ్యక్షుడు ఆడెపు జగన్ తెలిపారు.సిరిసిల్ల పాత మార్కెట్ ఏరియాలో నూతనంగా మైసమ్మ గుడి నిర్మాణం పూర్తికాగా ఈనెల 28 బుధవారం రోజున విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం ఘనంగా జరుగుతుందని ఈ కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని జగన్ కోరారు.విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సిరిసిల్లాలోని పాత మార్కెట్,రైతు బజార్ రెండు మార్కెట్లు బందు పాటించడం జరుగుతుందని కావున వినియోగదారులు గమనించాలని జగన్ కోరారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, చిన్ని కృష్ణులు, రాధా గోపికల వేశాధారణతో ఆకట్టుకున్నారు. సంతోష్ రెడ్డి చేపూరి కిషన్ దేవరాజ్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మహాశక్తి దేవాలయంలో ఘనంగా చండీ హోమం

## - అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

02 సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ పట్టణంలోని శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల మహిమాన్విత దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రావణ బహుళ అష్టమి సందర్భంగా సోమవారం రోజున చండీ హోమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి దివ్య ఆశీస్సులతో వేద పండితులు చండీ హోమాన్ని చేపట్టారు. చండీ హోమ కార్యక్రమానికి అశేష సంఖ్యలో



తరలివచ్చిన భక్త జనాన్ని ఉద్దేశించి వేద పండితులు హితోపదేశం చేశారు. మార్కండేయ పురాణంలోని 13వ అధ్యాయాలలో 700 మంత్రాలతో కూడిన చండి సప్తశతిని పారాయణ చేసి హోమం నిర్వహించడమే చండీ హోమమన్నారు. చండీ హోమం అనేది ఒక ప్రముఖ ప్రత్యేక హోమం అని, అన్ని కార్యక్రవాలలో విజయం పొందడానికి, జీవితంలోని అన్ని రకాల దోషాలు, అడ్డంకులను తొలగించడానికి చండీ హోమం శక్తివంతమైందన్నారు. హోమం వల్ల ప్రతికూల శక్తులన్నీ దూరమవుతాయన్నారు. చండీ రూపంలో ఉన్న మహాదుర్గ ఈ హోమం యొక్క ప్రధాన దేవత అని చెప్పారు. ముఖ్యంగా అమ్మ ఆశీర్వాదాలు విజయానికి కీర్తికి దోహదపడడమే, దీర్ఘకాల ఆరోగ్యానికే కాకుండా జీవితంలో వచ్చే అడ్డంకులను తొలగిస్తుందన్నారు. అలాగే చండీ పారాయణ వలన సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని, ఎక్కడ చండి ఆరాధనలు జరుగుతాయో అక్కడ



దుర్భిక్షం ఉండదన్నారు. లోక కళ్యాణం, సర్వజనులహితం కోసం పరబ్రహ్మస్వరూపిణి అయిన చండికా పరమేశ్వరులు పూజించాలని సూత సంహిత ఉద్ఘాటిస్తోందని, కలియుగంలో చండీ పారాయణ నిర్మించిన శక్తి ఫల సాధనం మరొకటి లేదని, ఇహపర సాధనకు చండీ హోమం ఉత్తమమైందన్నారు. ప్రతి నెల బహుళ అష్టమి తిథి రోజున దేవాలయంలో చండీ హోమం గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ప్రజల ఫిర్యాదులపై సత్వరం స్పందించాలి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ -గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 12 ఫిర్యాదులు స్వీకరణ

సూర్య రాజన్న సిరిసిల్ల

ప్రజల ఫిర్యాదులపై సత్వరం స్పందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది నుండి ఫిర్యాదులు స్వీకరించి సత్వర పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికే ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్తుల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని వెల్లడించారు.



గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# గజసింగవరంలో పేలిన నాటు తుపాకీ

## - ఉలిక్కిపడ్డ గ్రామం. - నాటు తుపాకి కలకలం

సూర్య గంభీరావుపేట

గంభీరావుపేట మండలంలోని గజ సింగవరం గ్రామంలో ఆదివారం రాత్రి నాటు తుపాకీ కలకలం రేపింది. అధికారులను ప్రజలను ఆందోళనకు గురిచేసిన నాటుతూపాకి ఒక్కసారి పేలిన శబ్దం ఆ గ్రామం ఉలిక్కిపడేలా చేసింది. వన్యప్రాణులను వేటాడేందుకు వినియోగించేదిగా భావిస్తున్న నాటు తుపాకీ ఓ ఇంట్లో లభ్యమయిందని సమాచారం.అయితే ఆ వ్యక్తి ఇంట్లో నాటు తుపాకి పేలడంతో ఆ సమాచారం పోలీసులకు తెలియడంతో ఎస్ఐ రామ్మోహన్ అక్కడికి సిబ్బందితో కలిసి వెళ్లి సోదాలు చేపట్టడంతో ఇంట్లో దాచిపెట్టిన నాటు తుపాకిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిసింది. పోలీసుల రాకను గమనించి నాటు తుపాకి వినియోగించే వ్యక్తి ఇంటి వెనక నుండి పారిపోయాడని సమాచారం. ఇదిలా ఉండగా సోమవారం నాటు తుపాకి వినియోగించే సదరు వ్యక్తి పోలీసులకు లొంగిపోయినట్టు సమాచారం.

# శ్రీకృష్ణుని అలంకరణలో అమ్మవారు

సూర్య కొత్తపల్లి



శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా సోమవారం కరీంనగర్ మండలం నగనూరులోని శ్రీ దుర్గా భవాని ఆలయంలో అమ్మ వారికి శ్రీకృష్ణుని అలంకరణ చేశారు. ఆలయ ధర్మాధికారి పురాణ మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సహస్ర దీపాలంకరణ చేసి ప్రత్యేక హారతులు ఇచ్చారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్, చైర్మన్ వంగల లక్ష్మణ్ తోపాటు భక్తులు పాల్గొన్నారు.

# రామగుండం ప్రజలకు ఏ ఆపద వచ్చినా పరిష్కరించేందుకు నేనున్నాను

## - సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి

## - ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

సూర్య-గోదావరిఖని:

రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా, ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు తాను ఉన్నాననే విషయాన్ని మరిచిపోవద్దని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గుర్తు చేశారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాలకు చెందిన కొంతమంది ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రులు చేరుగా వారికి సీఎం సహాయం నిధి నుండి విడుదలైన చెక్కులను ఆయన అందజేశారు. రూ.61.70 లక్షల విలువ సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ రామగుండం మండలానికి చెందిన 108 మంది లబ్ధిదారులకు, పాలకుర్తి మండలంలోని 32 మంది లబ్ధిదారులకు, అంతర్గాం మండలంలోని 30 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని గతంలో కంటే అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలి, ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని వివరించారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించేందుకు ఒక ప్రణాళికతో ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఇండ్ల విషయంలో ఎవరు కూడా అదే అధైర్య పడాల్సిన అవసరం లేదని అన్నారు. గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫీ పెద్ద బోగస్ అని విమర్శించారు. పేదల పక్షాన కొట్లాడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో చెప్పిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని వివరించారు.





తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కనువిందు చేసిన హరివిల్లు

## ఐదు గేట్లు ఎత్తి 14600 క్యూసెక్కుల

# నీటిని దిగువకు విడుదల

. సూర్య బోయినపల్లి



రాజా రాజేశ్వర జలాశయం నుండి లోయార్ మనేర్ డ్యాం కు ఐదు గేట్ల ద్వారా 14600 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. జలాశయం లో 27.54టీఎంసీ లకు నీటి సామర్థ్యం ఉండగా ప్రస్తుతం 18.84 టీ ఎం సి ల నీరు ఉన్నట్లు అధికారులు తెలిపారు. శ్రీ రాజ రాజేశ్వర జలాశయం కు గాయత్రి పంప్ హౌజ్ నుండి 9450 క్యూసెక్కుల నీరు వస్తుండగా దిగువ జలాశయం అయిన లోయర్ మానేర్ డ్యాం కు మూడు గేట్లు 1.75 మీటర్లు,మరో రెండు గేట్లు 1.25 మీటర్లు ఎత్తి 146000 క్యూసెక్కుల నీటిని ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు లోయర్ మన డ్యాంకు వదిలినట్లు తెలిపారు.అలాగే మిషన్ భగీరథ కు 110 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు తెలిపారు.

# బంగే ఇండియా తన మార్కెట్‌ను విస్తరించడంలో భాగంగా 'ది సిటీ ఆఫ్ పర్ల్స్'

**- హైదరాబాద్‌లో వంట చేయడానికి అత్యుత్తమ ఎంపికగా ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను ప్రారంభించింది**

**- నూనె నుండి మీ ఆహారం మెరుగైన విటమిన్లను పొందడానికి కొత్త VitoProtect ఫార్ములాతో మన ముందుకు వస్తుంది**

**సూర్య కరీంనగర్**

ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్‌లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), తెలంగాణ రాష్ట్రంలో తన కుటుంబం నుండి రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్, ఫియోనాను విస్తరించనున్నట్లు సగర్వంగా ప్రకటించింది. ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌లో మొత్తం శ్రేయస్సును నిర్వహించడానికి చాలా కీలకమైన విటమిన్లు %ూ, �иа, жు% ఉన్నాయి. అయినప్పటికీ, వంట ప్రక్రియలో ఈ విటమిన్లు గణనీయమైన మొత్తంలో నాశనమవుతాయని, ఆహారాన్ని చేరుకోలేవని చాలామందికి తెలియదు. దీనిని గుర్తించిన బంగే ఇండియా, ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను కొత్త %ఎఓశ్రీాతీశీవషీ% ఫార్ములాతో ప్రారంభించింది, ఫియోనాతో వంట చేయడానికి ఉత్తమ ఎంపికగా మార్చింది. మార్కెట్‌లోని సాధారణ పొద్దుతిరుగుడు నూనెలతో పోలిస్తే, ఈ ప్రత్యేకమైన కాన్సెప్ట్ నూనె నుండి విశేషంగా 50% విటమిన్‌లను మీ ఆహారానికి అధికంగా అందిస్తుంది. ఈ సంవత్సరం, తెలంగాణ మార్కెట్‌లో ఈ పోషక-కేంద్రీకృత వంట నూనెను ప్రారంభించడంతో బ్రాండ్ తన పరిధిని విస్తరించింది. ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను తెలంగాణకు తీసుకురావడం పట్ల తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, మిస్టర్ వినయ్ శ్రీవాస్తవ- వైస్ ప్రెసిడెంట్ %ఴ% బిజినెస్ హెడ్, %దీ2జ%, బంగే ఇండియా ఇలా "బంగే ఇండియాలో, శ్రేష్ఠత, భద్రతపై దృష్టి సారించి అత్యుత్తమ ఉత్పత్తులను అందించడం పట్ల మా అంకితభావం వంటకు ఉత్తమ ఎంపిక ఫియోనా రిఫైండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను ప్రారంభించడం ద్వారా నిరూపించబడింది.. ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను ప్రారంభించడం ద్వారా, తెలంగాణలోకి విస్తరించాలనే మా నిర్ణయం సన్‌ఫ్లవర్ ఆయిల్‌కు అతిపెద్ద మార్కెట్‌లలో ఒకటి కావడంతోపాటు అనేక కీలక కారణాల నేపథ్యంలో




వచ్చింది. ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ యొక్క విశేషమైన ప్రయోజనాలను తెలంగాణకు తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము మరియు పెరుగుతున్న ఈ మార్కెట్‌లో దీనిని స్వీకరించడం చాలా ఆశాజనకంగా ఉంది. లాంచ్ గురించి మాట్లాడుతూ, ప్రఖ్యాత తెలుగు నటి లావణ్య త్రిపాఠి ఇలా అన్నారు, "ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ లాంచ్‌లో భాగమైనందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. నాకు, వంట అనేది నా కుటుంబానికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారం అందించడం, దీనికి ఫియోనా వీటోప్రొటెక్ట్ ఆయిల్ ఒక మంచి ఎంపిక. తెలంగాణలోని ప్రతి ఇంట్లో ఫియోనా ప్రధాన ఎంపికగా మారుతుందని నేను విశ్వసిస్తున్నాను.ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ పౌచ్, పెట్ బాటిల్, జార్ వంటి ప్యాక్ ఫార్మాట్‌లతో సహా ఎంచుకోవడానికి విస్తృత శ్రేణి ప్యాక్ పరిమాణాలలో అందుబాటులో ఉంటుంది.

**బంగే ఇండియా గురించి:**

బంగే ఇండియా అనేది బంగే గ్లోబల్ SAలో ఒక భాగం - ఇది 200 సంవత్సరాలకు పైగా ఉన్న గ్లోబల్ అగ్రిబిజినెస్, ఫుడ్ కంపెనీ. బంగే గ్లోబల్ %ూూ% ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు సేవలందించేందుకు నూనెగింజలు, ధాన్యాలను కొనుగోలు చేస్తుంది, విక్రయిస్తుంది. నిల్వ చేస్తుంది, రవాణా చేస్తుంది. వాణిజ్య వినియోగదారులు, వినియోగదారుల కోసం వంటలో వాడతగిన అత్యుత్తమ నూనె ఉత్పత్తులను ప్రాసెస్ చేస్తుంది. ఆహార సంస్థలు ఉపయోగించే పదార్థాలను తయారు చేస్తుంది.

**గమనిక:**

నియంత్రిత పరీక్ష పరిస్థితులలో FSSAI గుర్తింపు పొందిన ల్యాబ్ (సెప్టెంబర్ 2019)లో నిర్వహించిన స్వతంత్ర అధ్యయనం ఆధారంగా. విటమిన్లు -విటమిన్లు A,D సహజ విటమిన్ E.ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా భారతీయుల కోసం ICMR పోషక అవసరాలు 2020 మార్గదర్శకాలకు అనుగుణంగా సమతుల్య ఆహారం, సాధారణ శారీరక శ్రమను ఫియోనా సిఫార్సు చేస్తోంది.

## వి.యం.ఆర్. ఫౌండేషన్ సేవలు మరువలేనివని.

**- పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం**

**సూర్య, రాయికల్**

ఉమ్మడి కరీనగర్ జిల్లా పరిధిలో పదోన్నతి పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు,వివిధ సంఘాల జిల్లా బాధ్యులకు,త ెలుగు,హిందీ,ఉర్దూ, వ్యాయామ ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎం లకు,అన్ని కేటగిరీల లో పదోన్నతి పొందిన ఉపాధ్యాయిని పాధ్యాయులకు వి.యం.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా స్కూల్ అసిస్టెంట్ హిందీ గా పదోన్నతి పొందిన ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్,చంద సత్యనారాయణ తో పాటు జిల్లాకు చెందిన మడ్డి బాపు, చంద్రశేఖర్, వినోద్, సయీద్ పాషా, ఫక్రొద్దీన్, సైదుద్దీన్,ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎం.గా పదోన్నతి పొందిన జిల్లా గిరిజన ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నూనావత్ రాజు,ె వాచ్ం.ఎం.గా పదోన్నతి పొందిన ఎల్.ఎఫ్.ఎల్. హెచ్.ఎం అసోసియేషన్ జిల్లా బాధ్యులు కోగుల రవి బాబులను ప్రత్యేకంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. వి సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కృషి, గురువులకు సన్మాంచే అవకాశం లభించడం హర్షనీయమని అన్నారు. ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ, రాష్ట్ర శాఖ ల పక్షాన వి.యం.ఆర్. ఫౌండేషన్ ఫౌండర్ వంగ మహేందర్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ వి.యం.ఆర్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులకు నోట్ బుక్స్,బ్యాగులు,టై బెల్ట్స్, పెన్నులు అందజేస్తూ, విద్యారంగానికి చేస్తున్న సేవలు మరువలేనివని,అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో వి.యం.ఆర్. ఫౌండేషన్ ఫౌండర్ వంగ మహేందర్ రెడ్డి, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ అధ్యక్షులు యం.డి. అబ్దుల్లా,500 మంది పదోన్నతి పొందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పాల్గొన్నారు.



## రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళనచెందవద్దు

**సూర్య మేడిపల్లి**



వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి మేడిపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగ ు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి ల ఆద్వర్యంలో సోమవారం రోజు మేడిపల్లి మండల కేంద్రము లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ రైతులను రాజులు చేయాలనే ఉద్దేశంతో ఆనాడు 2004 లో డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి పాలనలో ఐ కే పీ సెంటర్ లను పెట్టారని, ఈనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రైతు నాయకుడు రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నాడని అన్నారు.ఇప్పటికే 70శాతం రుణమాఫీ జరిగిందని,30శాతం రుణమాఫీ విషయంలో సాంకేతిక లోపా లతో రుణమాఫీ కాలేదని రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెంద వద్దని రైతులందరికీ రుణమాఫీ అమలవుతుందని అన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ ,బీ జె పీ పార్టీల మాయమాటలు నమ్మవద్దని రుణమాఫీ విషయంలో ప్రభు త్వం కట్టుబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్య దరు ్షలు చేపూరి నాగరాజు,శ్రీపతి దామోదర్,బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ స్వామి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు ఉరుమాడ్ల నర్సయ్య, దాసరి శంకర్,రాజారెడ్డి,యేలేటి మహేష్ లు కార్య కర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో హరిహర క్షేత్రం ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, రాధ, గోపికలు తదితర వేష ధారణల్లో అలరించారు. ఉటికొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే కోలాటం నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలోని విజేతలకు వెండి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, చిన్నారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల టౌన్**



కరీంనగర్లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే కుంగ్ ఫూ పోటీలలో ప్రతిభ కనబరిచిన జగిత్యాల కుంగ్ ఫు విద్యార్థులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం అభినందించారు. మన్విత 2 గోల్డ్ మెడల్స్ ,మణిదీప్ 2 గోల్డ్ మెడల్స్, అన్విత 1 గోల్డ్,1 సిల్వర్, లోకేష్ 1 సిల్వర్,1 బ్రాన్జ మెడల్స్ సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థులను, మాస్టర్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో కుంఫు మాస్టర్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వాకర్స్ అసోసియేషన్ సభ్యుల వినతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎస్ కె ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం కలిశారు. ఎస్ కే ఎన్ ఆర్ మైదానంలో ట్రాక్ కు మరమ్మత్తులు చేయాలని ,హైమాస్ లైట్ చెడిపోవడం వల్ల రాత్రివేళలో మహిళా వాకర్స్ కి ఇబ్బందిగా మారిందని సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎర్ర నర్సయ్య,ప్రధాన కార్యదర్శి పరందాములు,క్యాషియర్ అంబారీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంతో పాటు,వివిధ గ్రామాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని ఉప్పుమడుగు కేజీ బీవీ పాఠశాలలో విద్యార్థినిలు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో సాంప్రదాయ వస్త్రాలు ధరించి భక్తి పారవశ్యంతో నృత్యాలు చేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో శ్రీకృష్ణుడు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, విద్యార్థినిలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.అలాగే మండలంలోని భూపతిపూర్, అల్లీపూర్,ఇటిక్యాల,బోర్నపల్లి, రామాజీపేట,మైతాపూర్, తదితర గ్రామాలలో యువజన సంఘాల సభ్యులు,స్థానిక నాయకులు గ్రామాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఊరేగింపు సేవ

**సూర్య ధర్మపురి:**



ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అనుబంధ దేవాల యమైన శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని సోమవారం పురవీధుల గుండా ఊరేగించారు. శ్రావణ మాసం నాలుగవ సోమవారాన్ని పురస్కరించుకొని స్వామి వారిని నందీశ్వరునిపై ఆశీనులను చేసి భక్తులు ఊరేగింపుగా వెంటరాగా మహిళలు స్వామి వారికి మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు.

## సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపనకై భూమిపూజ

**సూర్య మల్లాపూర్**

మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపనకు గీతకార్మికుల సంఘం ఆద్వర్యంలో సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా గితా కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న ఆశయ సాధనలో నడవలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రంగు రామా గౌడ్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గం అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు నేరెళ్ల సుభాష్ గౌడ్, మల్లాపూర్ మండల అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్, మల్లాపూర్ గీత కార్మికుల సంఘం అధ్యక్షుడు ముద్దం శరత్ గౌడ్, సంఘ సభ్యులు రాజేందర్,అజయ్, నారాయణ, ఏపూరి శ్రీనివాస్, లక్ష్మిరాజం, స్వామి, కోటగిరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ బూతులో 2వందల సభ్యత్వాల లక్ష్యంగా

## -సిర్పూర్ బిజెపి ఎమ్మెల్యే హరీష్

**సూర్య-పెద్దపల్లి టౌన్**

నియోజకవర్గంలోని ప్రతీ బూతులో 2వందల సభ్యత్వాలు చేయించేలా బిజెపి శ్రేణులు పని చేయాలని భారతీయ జనతా పార్టీ సిర్పూర్ ఎమ్మెల్యే, సభ్యత్వ నమోదు వర్క్ షాప్ జిల్లా ఇంచార్జీ పాల్వాయి హరీష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం నందన గార్డునులో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విచ్చేసిన హరీష్ మాట్లాడుతూ, ఒక పవిత్ర యజ్ఞం వలే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. బిజెపి ఒక విభిన్నమైన అలోచన విధానం, ప్రత్యేకమైన సిద్ధాంతం కలిగిన పార్టీయని, ఇందులో పనిచేసే కార్యకర్తలు



దేశహితం, ధర్మహితం మాత్రమే చూస్తారని, అలాంటి కార్యకర్తలు కేవలం బిజెపిలోనే కనిపిస్తారన్నారు. ప్రపంచంలో అత్యంత క్రమశిక్షణ గల పార్టీగా గుర్తింపు పొందిన బిజెపిలోకి కొత్తవారిని చేర్పించాలని, వారందరికీ సభ్యత్వం కల్పించాలని కోరారు. జిల్లాలో 50వేల సభ్యత్వాలు అందుకోవాలన్న హరీష్ అందుకోసం సమయం కేటాయించాలని మార్గ నిర్దేశనమ చేశారు. త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలు సభ్యత్వ నమోదులో భాగస్వాములు కావాలాని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు కందుల సంధ్యారాణి, మేరుగు హన్మంతు గౌడ్, శిలారపు పర్వతాలు, క్యాతం వెంకటరమణ, పోల్సాని సంపత్ రావు, ఒల్లాల తిరుపతి, తంగెడ రాజేశ్వర్ రావు, కావేటి రాజగోపాల్, సోమారపు లావణ్య, దాడి సంతోష్, ఉప్పు కిరణ్, శిలివేరు సంపత్, సోడాబాబు, ఈర్ల శంకర్, మల్లారపు అరుణ్, వేల్పుల రమేష్, మోర మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణిలో గుర్తింపు పత్రం జారీ చేసి

# స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణిలో దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం సింగరేణి వ్యాప్తంగా సీఐటీయూ యూనియన్ చేస్తున్న ఆందోళనల లో భాగంగా ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-2 ఎస్ఓఎం వెంకటరామారావు కి సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రధాన సమస్యలైన బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ ఆపాలని,శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ సింగరేణి కే కేటాయించాలి, 2023-24 లాభాలను వెంటనే ప్రకటించి 35 శాతం లాభాల వాటా కింద కార్మికులకు చెల్లించాలి, గుర్తింపు పత్రం జారీ చేసి స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు నిర్వహించి కార్మిక సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని ,సొంత ఇంటి కల డిమాండ్ నెరవేర్చాలని,పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ వాపసు,సింగరేణికి ప్రభుత్వం బాకి పడిన 30 వేల కోట్లని వెంటనే కంపెనీకి చెల్లించాలి, సీఎంపిఎఫ్ వడ్డీ శాతం మరియు బాలన్స్ అవకతవకలని సరి చేయాలి ,మారు పేర్ల మార్పిడి, యన్ -1 ప్లేడే సమస్య, వెహికిల్ షెడ్ రిపేర్ చేయాలి, డ్రింకింగ్ వాటర్ వాల్స్ మురుగుకాలవలో ఉన్నవి వాటిని మార్చాలని, ఒసిసి దగ్గర షెడ్ నిర్మించాలి.మాన్వే,రెస్ట్ షెల్టర్, ల్యాంప్ రూమ్ బురుద, మురుగు నీటిని నివారించాలని కార్మికుల సంతకాలతో కూడిన మెమోరాండం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 డివిజన్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, నాయకులు ఈ.కుమార్, యం.వెంక టేశ్వర్లు, మల్లికార్జున్,జి.మీణయ్య,ఆంథోనీ, రామూర్తి, శ్రీనివాస్ రెడ్డి అంజయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి.

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ మాదిగ అన్నారు. ప్రభుత్వం హైడ్రా పేరుతో హైదరాబాదులో ఉన్న చెరువుల కుంటలసికంలో అక్రమంగా నిర్మించుకున్న భవనాలను కూల్చివేస్తున్నట్లే, ఎందరో భూస్వాములు, వ్యాపారులు, ధనవంతులు గ్రామీణ ప్రాంతాలలో అక్రమంగా ప్రభుత్వ భూములు కబ్జా చేసి సంబంధిత రెవిన్యూ అధికారుల ద్వారా పట్టాలు చేయించుకొని దర్జాగా దున్నుతున్నారన్నారు. దళిత, నిరుపేదలకు చెందవలసిన భూములు గతంలో తహసిల్దారులు వ్యవసాయల భూములు ఉన్నవాళ్లకే లంచాలు పుచ్చుకొని పట్టాలు చేశారని అంబాల రాజేందర్ ఆరోపించారు. ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ భూములు ఉన్నవారు కూడా రెవెన్యూ అధికారుల అండదం డలతో ప్రభుత్వ భూములు పట్టాలు చేసుకున్నారని ఈ విషయంపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించి ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వారిపై సర్వే చేసి వారి పట్టాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.

## ఏరియా సెక్యూరిటి అధికారి గా పదవీ బాధ్యతల స్వీకరణ

**సూర్య, సెంటినరీకాలనీ**



ఆర్.జి-3 ఏరియా సెక్యూరిటి అధికారిగా నియమితులైన అబ్దుల్ షబ్బిరుద్దీన్ ఆర్.జి-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకరరావు కి రిపోర్ట్ చేసి బాధ్యతలను స్వీకరించారు. అబ్దుల్ షబిరుద్దీన్ ఇంతకు ముందు మణుగూరు ఏరియా సెక్యూరిటి అధికారి గా పనిచేసి ఆర్.జీ -3 ఏరియా కు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

## కారుణ్య నియామకాల ఉత్తర్వుల అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 10 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను సోమవారం జి.ఎం. కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో ఆర్జీ-3 జీ.ఎం ఎన్.సుధాకర రావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావద్దని, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబం తో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి జి.శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణవేణి లో కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామం లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆద్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను సాయిబాబా గుడి ఆవరణలో గల శ్రీ రామ-సాయి కళ్యాణ మండపం నందు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణ-గోపిక వేషధారణలో ఆట-పాటలతో అలరించారు.చిన్ని కృష్ణ-గోపిక వేషధారణలో డ్యాన్సులు, ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చందుపట్ల. తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల.శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్లో పార్సిల్ల వేలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తేదీ :02-09-2024 సోమవారం రోజున ఉదయం 11:00గంటలకు కరంనగర్ బస్టాండ్ లాజిస్టిక్స్ కౌంటర్లో 40రోజులు పై బడిన పార్సిల్లను వేలంవేయుటకు నిర్ణయించనైనదని లాజిస్టిక్స్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.కావున ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవలని కోరారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**సూర్య ఓదెల**

మండలం కనగర్తి గ్రామం కేశవ నగర్ లో అంతర్గత రహదారి నిర్మాణంలో భాగంగా ఐదు లక్షల నిధులతో నూతన సిసి రోడ్డు నిర్మాణానికి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రామారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరి రవి, సుమన్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ఈ రోజు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో అందంగా ముస్తాబై వచ్చి అందరినీ అలరించారు. అనంతరం శ్రీ కృష్ణుని భక్తి గీతాలపై పలువురు చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ పండగ విశిష్టతను గూర్చి పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థినులు పూరెళ్ళ హన్వీత చంద్రకారి లయవర్ధిని లు ఇచ్చిన ఉపన్యాసాలు పండగ గొప్పదాన్ని అందరికీ తెలిపాయి. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ ద్వాపర యుగంలో శ్రీముఖ నామ సంవత్సరం శ్రావణం మాసంలో బహుళ అష్టమి నాడు అర్ధరాత్రి రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణుడు జన్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి. దేవకీ వసుదేవులకు అష్టమ (8వ) సంతానంగా శ్రీకృష్ణుడు జన్మించాడు. కృష్ణావతారాన్ని శ్రీమహావిష్టువు ఎనిమిదో అవతారంగా పురాణాల్లో చెప్పుకుంటారు. శ్రీమహావిష్ణువు అవతారాల్లో శ్రీకృష్ణావతారం విశిష్టమైనది. అందుకే కృష్ణ పరమాత్మ ఆవిర్భవించిన దివ్య తిథినే 'కృష్ణాష్టమి'గా జరుపుకుంటారని అన్నారు. కృష్ణాష్టమి నాడు కేవలం భగవానుని పూజించడమే కాదు, అయనలోని కొన్ని మంచి లక్షణాలని అలవర్చుకోవాలి. అనంతరం ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం చిన్నారులు కేరింతల మధ్య ఆహ్లాద భరితంగా9 సాగింది. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ దంపతులు పాల్గొని పిల్లల్ని ప్రోత్సహిస్తూ ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, పోషకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగను జరుపుకోవాలి

**- వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

శాంతియుత వాతావరణం లో వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ అన్నారు.ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలో ని రైతు వేదికలో వినాయక మండపాల నిర్వహకులతో సిఐ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...వినాయకుని ప్రతిష్టించే ముందు అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని మండపాల విషయంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని అన్నారు.అలాగే వినాయకుని ప్రతిష్టించే నాటినుంచి నిమజ్జనం వరకు వినాయక మండపం నిర్వహకుల ఆధీనంలోనే ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆ నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఎప్పటికప్పుడు జాగ్రత్తపడుతూ శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని, కులమతాలకు అతీతంగా పండగ వాతావరణం ఉండేలా చూడాలని ఆయన అన్నారు.ఎవరైనా పోలీసుల సూచనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్ రెడ్డి,అన్ని గ్రామాల వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయి రుణమాఫీ చేయాలి

**- రైతు సంఘం నాయకులు చిట్యాల శ్రీనివాస్ డిమాండ్**

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి పట్టణంలో రైతు సంఘం నాయకులు చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ ఇంతవరకు కొంత మేర కాలేదు అని తక్షణమే రుణమాఫీ కానీ రైతులను గుర్తించి వారికి రుణమాఫీ నిర్వహించాలని తెలిపా రు. రైతుల రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతుందని తక్షణమే ఇటువంటి చర్యలు మానుకొని రైతులందరికీ న్యాయం చేసే విధంగా రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో ఆయన వెంట రైతులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**-ఆ నంద గోపాలుని ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా జీవించాలి -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**సూర్య-గోదావరిఖని:**
శ్రీమహావిష్ణువు అవతార పరంపరలో భాగంగా ద్వాపర యుగంలో దేవకి వసుదేవులకు ఎనిమిదో సంతానంగా జన్మించిన శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు పట్టణంలోనూ అంగరంగ వైభవంగా జరిగాయి. పట్టణంలోని శ్రీకృష్ణుని ఆలయాలతో పాటు యాదవ సంఘంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకృష్ణ నామస్మరణతో ఆలయాలు హోరెత్తుతున్నాయి. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆయన సతీమణి మనాలి



ఠాకూర్ తో కలిసి నియోజకవర్గ ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణ భగవానుడు ప్రజలకు ఆయురారోగ్యాలు, సకల సౌభాగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. అన్ని విషయాల్లో మనకు స్ఫూర్తినిచ్చే శ్రీకృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో విజయం సాధించవచ్చని అన్నారు. దైవమై రక్షిస్తూ, గురువులా నేర్పిస్తూ, స్నేహితుడై వెన్నంటి నిలుస్తున్న నందగోపాలుని ఆశీస్సులతో ప్రజలంతా ఆనందంగా, సుభిక్షంగా జీవించాలని ప్రార్థించారు. ముందుగా స్థానిక మార్కండేయా కాలనీ లోని శ్రీ మురళి కృష్ణ ఆలయం లో జరిగిన కృష్ణాష్టమి మనాలి ఠాకూర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన స్వామి వారి పల్లకి సేవలో ఆమె స్వయంగా పాల్గొని పల్లకి మోశాసి, ఉట్టి కొట్టారు.



## పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అప్పగింత

**సూర్య తిమ్మాపూర్**
ఎల్ఎండి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న నాలుగు (4) సెల్ఫోన్లను CEIR అప్లికేషన్ ద్వారా గుర్తించి వాటిని పట్టుకొని, సంబంధిత సెల్ఫోన్ దారులకు తిమ్మాపూర్ సిఐ కె .స్వామి సోమవారం అప్పగించినారు. సిఐ మాట్లాడుతూ ఒకవేళ ఎవరైనా సెల్ ఫోన్ పోయినట్లయితే CEIR అప్లికేషన్ ను ఉపయోగించుకోవచ్చునని, దానిపట్ల అవగాహన పెంపొందించుకోగలరని తెలిపినారు.



## సీనియర్ అండర్ మేనేజర్ కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**
ఆర్జీ-3 ఓసీపీ-2 నుండి మణుగూరు పీకే ఓసీపీ కి బదిలీ పై వెళ్తున్న సీనియర్ అండర్ మేనేజర్ కన్నా కిషన్ కుమార్ కు సోమవారం ఆత్మీయ సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో బ్లాస్టింగ్ సెక్షన్ హెడ్ ఓవర్ మెన్ బత్తుల రమేష్, బ్లాస్టింగ్ సెక్షన్ ఉద్యోగస్తులు తలరా రఘునాథ్,సాగే రామచందర్, మల్లెపల్లి రాజయ్య, కట్టేకొల్ల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



## పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య సెంటినరీ కాలనీ**
బేగంపేట గ్రామానికి చెందిన రేగల రాజయ్య మృతిచెందగా ఆయన కుటుంబాన్ని రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం పరామర్శించారు. రామగిరి మండలం బేగంపేట గ్రామంలో రేగళ్ల రాజయ్య అనారోగ్యంతో మృతి చెందారు. వీరి కుటుంబ సభ్యులను పరామర్శించిన ముత్తారం మండల్ మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్ మరియు ఆదివారం పేట గ్రామ శాఖ అధ్యక్షులు మైదం బుచ్చయ్య మడిపల్లి సదా నందం మాజీ ఉపసర్పంచ్ అట్టే తిరుపతి రెడ్డి మరియు సంతు పాల్గొన్నారు.

## గడ్డి మందు త్రాగి యువకుని ఆత్మహత్య

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన కాగిత సందీప్ (20) గడ్డి మందు త్రాగి ఆత్మ హత్య కు పాల్పడినట్లు సోమవారం ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం..... గత కొద్ది రోజులుగా మృతుడి మానసిక స్థితి సరిగా లేక కడుపులో నొప్పి వస్తూ కాలేజీకి వెళ్ళడం లేదని, ఆదివారం కడుపు నొప్పి విపరీతంగా వస్తుందని మృతుడు తల్లిదండ్రులకు చెప్పడంతో వెంటనే జమ్మికుంటలోని విజయ సాయి ఆసుపత్రి కి తీసుకపోగా గడ్డి మందు త్రాగాడని వైద్యుడు తెలపడంతో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. సందీప్ కడుపు నొప్పి తోనే మృతి చెందాడని తండ్రి సంపత్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ తోట తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.



## గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం చేయడానికి కృషి చేయండి

**- ఆర్జీ-3 జి.ఎం నరేంద్ర సుధాకర రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**
సింగరేణి సంస్థ రామగుండం-1 ఏరియాలో ఈ నెల 13 వ తేదీన నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా రామగుండం-3 ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ వ్యక్తిగత సమస్యలపై సింగరేణి సంస్థ డైరెక్టర్(పా) ఎన్.వి.కె.శ్రీనివాస్ కి అందించిన గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత గనుల, విభాగాల అధికారులను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశించారు. జి.ఎం. కార్యాలయంలో సోమవారం నాడు గ్రీవెన్స్ దరఖాస్తులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో గనులు, విభాగాల వారిగా ప్రతి దరఖాస్తుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర ఏరియాలు, కార్పొరేట్ విభాగాలు పరిష్కరించాల్సిన అంశాలపై కూడా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడాలన్నారు. ఉద్యోగులు, అధికారులు అందజేసిన గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి రోజూ వారీ నివేదిక అందజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితులలో కూడా ఆలస్యం చేయరాదన్నారు. ఈ సమావేశానికి మేనేజర్లు ఉదయ్ హరిజన్, కె.వి.రామారావు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం గుర్రం శ్రీహరి, సీనియర్ పిఒ లు మతిన్ హుస్సేన్, పి.రాజేశం, సంక్షేమ అధికారి సాయికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ షరీఫ్ తదితరులు హాజరైనారు.

## రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన మున్సిపల్ అధికారులు

**సూర్య- కోరుట్ల**
పట్టణంలో సోమవారం జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు ,పట్టణ ప్రజల ఫిర్యాదుల మేరకు పట్టణంలో పలు రెస్టారెంట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు ,కుళ్ళిపోయిన ఆహార పదార్థాలను స్వాధీన పరుచుకొని అట్టి కుళ్ళిన ఆహార పదార్థాలను డంపింగ్ యార్డ్ లో గుంత తీసి పూడ్చడం జరిగినది. అలాగే పరిశుభ్రత పాటించని యజమానులకు 32 వేల రూపాయలు జరిమానాలు విధించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ పట్టణంలో రెస్టారెంట్లు నిర్వహించే యజమానులు ప్రస్తుత వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని అంటూ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రతను పాటించాలని, నాణ్యమైన పరిశుభ్రమైన తాజా ఆహారాన్ని మాత్రమే ప్రజలకు విక్రయించాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని అన్నారు.లేనిపక్షంలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడంతో పాటు భారీ మొత్తంలో జరిమానాలు విధించడంతోపాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు . ఈ తనిఖీలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్ ,మున్సిపల్ సిబ్బంది జగ్గల్ల రమేష్ ,సానిటర్ జవాన్ లు చిట్యాల గంగరాజ%శీ%, చిట్యాల రమేష్ , చిట్యాల రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు ఇప్పించాలని ఎమ్మెల్సీకి వినతి

**సూర్య జగిత్యాల టౌన్**
తెలంగాణ ప్రైవేట్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు సోమవారం కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిశారు. రాష్ట్రవ్యాప్తంగా వోకేషనల్ కళాశాల విద్యార్థులకు గత నాలుగు సంవత్సరముల నుండి ఎటువంటి స్కాలర్షిప్స్ యం టి ఎఫ్, ఆర్ టి ఎఫ్ నిధులను ను గత ప్రభుత్వం విడుదల చేయలేదని, కళాశాలలో పనిచేసే వారికి జీతభత్యాలు, కళాశాల భవన అద్దెలు చెల్లించడంలో ఇతర ఖర్చులు చెల్లించడంలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ ఒకేషనల్ కాలేజీలు గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం చేయబడ్డాయని. కేవలం స్కాలర్షిప్ నిధులపై మాత్రమే ఆధారపడి నడిచే ప్రైవేట్ ఒకేషనల్ కాలేజీలకు మూడు సంవత్సరాలుగా బకాయలు పడిన నిధులు విడుదల చేయకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో మేనేజ్మెంట్లు ఉన్నట్లు తెలిపింది. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ మెంబర్స్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కోరారు.

## రుణమాఫీకాక అప్పులపాలవుతున్న అన్నదాతలు

**- మండల రెడ్డి సంఘం ప్రెసిడెంట్ నోముల నర్సింహారెడ్డి**

**సూర్య మేడిపల్లి**
మోసపోవటమే తెలుసు కానీ మోసం చేయటం చేతకాని అమాయక అన్నదాతలు ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెట్టే రైతన్న అప్పుల పాలవుతుంటే అలాంటి రైతన్నలతో రాజకీయాలు చేయటం సరికాదని ఉమ్మడి మేడిపల్లి రెడ్డి సంఘం ప్రెసిడెంట్ నోముల నర్సింహారెడ్డి సోమవారం రోజు తన ఆవేదనను వ్యక్తం చేశారు. బీమరం మండలం దేశాయిపేట్ గ్రామంలో రైతన్నలతో సమావేశమై మాట్లాడుతూ రుణమాఫీ విషయంలో రైతులకు జరుగుతున్న అన్యాయం పై ఈ నెల29న మేడిపల్లి మండల కేంద్రము లోని జాతీయ రహదారి పై నిర్వహించ తలపెట్టిన రైతుల ధర్నా రాస్తరోకో కార్యక్రమానికి రైతులు పార్టీలకు అతీతంగా రైతులందరూ స్వచ్ఛందంగా తరలి రావాలని పిలుపునిచ్చారు.రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మన ఓట్లతో గద్దె నెక్కి అధికారం లోకి రాగానే రైతులతో రుణమాఫీ విషయంలో రాజకీయాలు చేయటం సరియైనది కాదు అని ఆవేదన వ్యక్తం చేశారు.అప్పుల ఉభిలో కూరుక పోయిన అన్నదాతలు రుణమాఫీ జరుగకపోవటంతో ఆందోళనకు గురవుతున్నారు.రుణమాఫీ జరుగక సకాలంలో రైతు భరోసా అమలు కాక ఈ వానాకాలం పంటకు రైతులు పెట్టుబడికై వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలవు తున్నారు. రెండులక్షల పైనున్న రుణం చెల్లిస్తే కానీ మాఫీ వర్తించదని రైతన్నల మేడలు వంచటం దారుణమని ధ్వజమెత్తారు.వెంటనే బేషరతుగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ కానీ రైతన్నల జాబితాను ప్రకటించింది రైతన్న లందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు,ప్రజలు పాల్గొన్నారు.